

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

ముగిసిన స్క్రూట్నీ ప్రక్రియ...

పలు నామినేషన్ల తిరస్కరణ

నవతెలంగాణ-విలేకర్లు



భూపాలపల్లిలో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గాల్లో స్క్రూట్నీ ప్రక్రియ సోమవారం జరిగింది. కాగా నిబంధన ప్రకారం అధికారులు సక్రమంగా లేని కొన్న నామినేషన్లు తిరస్కరిం చారు. భూపాలపల్లి లో 26 మంది అభ్యర్థుల లో ఒక నామినేషన్ చెల్పూర్ శివ కృష్ణ యుగ తులసి పార్టీ అభ్యర్థి 25 సంవత్సరాలు లేకపోవడంతో తిరస్కరించరు. భూపాలపల్లి నియోజకవర్గం (108)లో మొత్తం 26 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అందులో యుగ తులసి పార్టీ అభ్యర్థి చెల్పురి శివ కృష్ణకు వయస్సు 25 సంవత్సరాల అర్హతకి తక్కువ సంవత్సరాలు ఉన్నందున తిరస్కరించారు. కాగా25 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వరంగల్ తూర్పులో 37 నామినేషన్లకు గాను 6తిరస్కరించగా 31 ఆమోదించారు. పరకాలలో 41 నామినేషన్లకు గాను 5 తిరస్కరించగా 36 ఆమోదించారు. జన గామలో 32కు గాను 5తిరస్కరించగా 27ఆమోదించారు. స్టేషన్ఘన్పూర్‌లో 28కిగాను 5తిరస్క రించగా 23 ఆమోదించారు. పాలకుర్తి లో 39కి గాను 17 తిర స్కరించగా 22 ఆమోదించారు. నర్సంపేటలో 24 అభ్యర్థులకు గాను 5తిరస్కరించగా 19 ఆమోదించారు. నిబంధనల మేరకు నామినేషన్ల ప్రక్రియ చేపట్టినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

చిత్తశుద్ధి ఉన్నోళ్లకు ఓటేయండి..

- టూరిస్టుల్లా వచ్చిపోయేటోళ్లు ఉంటరు..తస్మత్ జాగ్రత్త
- రైతు బంధు దుబారా అన్నోళ్లకు బుద్ధి చెప్పండి
- ప్రజల వెంటే ఉండే 'పెద్ది'ని గెలిపించండి
- నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

నవతెలంగాణ-నర్సంపేట

ఓటు ఐదేండ్ల భవిష్యత్‌ను నిర్ణస్తుంది..పార్టీ వైఖరీ..అభ్యర్థుల చిత్తశుద్ధిపై చర్చపెట్టండి..ఐదేండ్లకో సారి టూరిస్టుల్లా వచ్చేటోళ్ల పట్ల

మిగతా 2లో...



డోర్నకల్‌లో 'రెడ్యా'కు అగ్నిపరీక్ష

- కాంగ్రెస్ అభ్యర్థిపై సానుభూతి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గానికి విశిష్ట స్థానం వుంది. ఈ నియోజకవర్గం నుండి ఇద్దరు కాంగ్రెస్ నేతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1972లో కాంగ్రెస్ నేత నూకల రామచంద్రారెడ్డి, 1974 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ నియోజకవర్గంలో 15 సార్లు ఎన్నికలు జరిగితే 13 సార్లు కాంగ్రెస్ గెలిచింది. టీడీపీ, బీఆర్ఎస్ చెరొకసారి విజయం సాధించాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు నూకల రామచంద్రారెడ్డి, రా మసహాయం సురేందర్‌రెడ్డి నాలుగుసార్లు చొప్పున ఎమ్మెల్యేలుగా విజయం సాధించగా, కాం గ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన డిఎస్ రెడ్యా నాయక్ 5 సార్లు విజయం సాధించి, ఆరోసారి బీఆర్ఎస్ నుండి పోటీ చేసి గెలిచారు. తాజా ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా డిఎస్ రెడ్యా నాయక్ మళ్లీ బరిలోకి దిగారు. డిఎస్ రెడ్యానా యక్‌ను కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్ ఢీకొడుతున్నారు. 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన 'రెడ్యా'ను కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్ ఓడించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. రెండు నెలలుగా ప్రచారం చేస్తున్న 'రెడ్యా'ను నియోజకవర్గంలో పలు తండాల్లో స్థానికులు నిలదీయడం గమనార్హం. ఈసారి గెలుపు 'రెడ్యా'కు సవాల్‌గా మారనుంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన రామచంద్రునాయక్‌కు నియోజకవర్గంలో సానుభూతి తోడైంది. ప్రచారంలో 'రెడ్యా' నోరు జారడం పలు సందర్భాల్లో వివాదాస్పదంగా మారింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గానికి

మిగతా 2లో...

నేడు కేసీఆర్ బహిరంగసభ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూర్‌లో నేడు జరగబోయే కేసీఆర్ బహిరంగ సభకు లక్షలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని నియోజకవర్గంలో నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయం సాధిస్తాడని, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, హరిపిరాల సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి అన్నారు సోమవారం వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం లో భాగంగా వారు మాట్లాడారు. నేడు కేసీఆర్ బహిరంగ సభ తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సభకు లక్షలాదిమంది కార్యకర్తలను తరలించాలని నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో నాలుగో సారి ఎమ్మెల్యేగా ఎర్రబెల్లి దయాకర్‌రావు రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అన్నారు. గతంలో ఏ ప్రభు త్వాలు చేయని అభివృద్ధి పను లు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించాడాని అన్నారు. నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ప్రతిపక్షాలు ఓర్వ లేక కేసీఆర్ ప్రభుత్వం పై బురద చల్లడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వలు రాష్ట్రాలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బొంద పెట్టాలని అన్నారు. మొన్న పాలకుర్తి లో రేవంత్ రెడ్డి సభలో ఒక దళితుడు దళిత బంధు ఇస్తారా అని అడిగితే అహంకారంతో నిండు సభలో కాలితో తన్ని వెళ్లిపోయిన నాయకుడు రేవంత్ అని ఎద్దేవా చేశారు. ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. వెంకట్ నారాయణగౌడ్, సంపత్, అంకుష్, వార్డు సభ్యులు ఎంపీ టీసీ వల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ వెంకన్న, గోపమ్మ,మాజీ సర్పంచ్ గద్దల బిక్షపతి ఉపసర్పంచ్ చేంచర్ల రాజు, డైరెక్టర్ వల్లపు లింగయ్య, పుప్పాల మధు తదితరులు పాల్గొన్నారు.

నేను మీ ఇంటి ఆడ బిడ్డను...

- అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



ములుగు నియోజక వర్గమే నా ఇళ్లు ప్రజలే నా కుటుంబం సభ్యులని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండలం లోని మదన పెల్లి,జగ్గన్న పేట, పత్తి పల్లి,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సీతక్క ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ నేను ప్రజల మనిషిని ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని టూరిస్ట్‌లు వస్తుంటారు పోతుంటారు కానీ నేను లోకల్ నన్ను ఓడించడానికి బీఆర్ఎస్ నాయకులు డబ్బు సంచులతో వస్తున్నారనీ నేను మిమ్ముల నమ్ముకున్న వాళ్ళు డబ్బులను నమ్ముకున్నారు.. నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లు వాళ్ళు గెలిస్తే డబ్బు గెలిచినట్లు అన్నారు. మన ఇండ్లకు వచ్చే వాళ్ళు గడిచిన 10 యేండ్లుగా ఎప్పుడైనా కనఎడ్డారా ఒక్కసారి ఆలోచన చెయ్యండని అన్నారు. కష్టం వచ్చినప్పుడల్లా మీకు అండగా ఉన్నది తానేనని అన్నారు. మరీ వాళ్ళు కేవలం డబ్బులు ఇచ్చి ఓట్లు దండుకుందామని వస్తున్నారనీ అలాంటి బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తాం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, 2 లక్షల

మిగతా 2లో...

ఓటమి భయంతోనే అసత్యపు ఆరోపణలు

- దిగజారుడు రాజకీయాలు మానుకో రమణారెడ్డి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ ఎన్నికల్లో ఓడిపోతున్నాననే భయంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి చిల్లర ఆరోపణలు మానుకోవాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహారెడ్డి, వైఎస్ఆర్టీపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో భూపాలపల్లిలో ఓటమి భయంతోనే గండ్ర వెంకటరమణారెడ్డి మాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, రిటైర్డ్ పోలీస్ అధికారుల కనుసన్నల్లో కొంత మంది మాజీ నక్సల్స్ ముఠాగా ఏర్పడి చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేస్తూ,

మిగతా 2లో...

సీపీఐ(ఎం)ను గెలిపిస్తే పట్టణానికి ప్రగతి బాటలు

- ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి శాసనసభకు పంపిస్తే జనగామ పట్టణానికి ప్రగతి బాటలు వేసినట్లు అవుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జనగామ పట్టణంలోని పలు వార్డులలోని సాయి నగర్ కురుమవాడ నెహ్రూ పార్కు తదితర ప్రాంతాలలో విస్తతంగా పర్యటిస్తూ గడపగడపన ప్రచారం నిర్వహించారు. మోకు కనకారెడ్డికి ప్రజలు నుదుట తిలకం దిద్ది, మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికి ఆదరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూఎ.. నవంబర్ 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటేసి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. శాసనసభలో కమ్యూనిస్టులు

మిగతా 2లో...

c m y k

చిత్తశుద్ధి ఉన్నోళ్లకు ఓటేయండి..

తస్మత్ జాగ్రత్తగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేటలోని సర్వాపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశం గర్విం చేలా నెంబర్ వన్ స్థానంలోకి తీసుకెళ్లామన్నారు. రైతు బంధు దుబారా.. ధరణి రద్దు అంటున్న కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ధరణితో రైతులకు భూమిపై హక్కులు కల్పించి పట్టాలు ఇచ్చామన్నారు. తద్వారా ఒక్క ధరఖాస్తు లేకుండా నేరుగా రైతు బంధును ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కృష్ణ, గోదావరి నదులు తెలంగాణ నుంచే వెళ్తున్నా 60 యేండ్ల కాంగ్రెస్ పాలనలో గుక్కెడు మంచి నీళ్లు..ఎకరం సాగు నీళు ఇచ్చింది లేదన్నారు. పదేండ్లలో ఇంటింటా తాగు నీరు..ప్రతి ఎకరాకు సాగు నీరు అందించగలిగామన్నారు. అదే కాంగ్రెస్ నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ ఉంటే చాలని, ధరణిని బంగాళఖాతంలో ముంచేస్తామని చెబుతున్నారని తెలిపారు. ధరణి లేకపోతే రైతు బంధు ఎలా ఇస్తామని, మూడు గంటల కరెంట్‌తో పంటకు నీరెలా అందుతుందని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా కరెంట్ ఇస్తుంది ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు. తలసరి ఆదాయంలో 18 స్థానం నుంచి నెంబర్ వన్‌కు తీసుకెళ్లామని తెలిపారు. పట్టుదల, చిత్తశుద్ది ఉంటేనే ఇవన్నీ సాధ్యపడ్డాయన్నారు. ఇలాంటి వైఖరి ఉన్న పార్టీలను, అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి నీళ్లతో పాకాల, రంగయ్య చెరువును నింపామన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పట్టుదలతో మెడికల్ కాలేజ్ మంజూరు ఇచ్చామని తెలిపారు. కాల్వల ఆధునీకరణ, పట్టణంలో రింగ్ రోడ్డు, ఫుడ్ పార్కింగ్ వంటి పనులను చేస్తామని తెలిపారు. ఇవి కావాలంటే నిత్యం ప్రజల వెంటే ఉన్న పెద్ది సుదర్శన్‌ని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదేండ్లలో చేపట్టిన అభివృధి, సంక్షేమ పథకాలను వివరించారు.కష్టాల్లో పాలుపంచుకొంటూ అందుబాట్లోనే ఉంటున్న తనను మరో సారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఉద్యమంలో తాను పోలీసుల దెబ్బలతో ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కొంటున్నానని అప్పటి లాఠీచార్జీతో తన కుడి కన్ను చూపు మందగించిందని భావోద్వేగానికి గురైయ్యారు. తెలంగాణ ఉద్యమ బిడ్డగా నియోజకవర్గ అభివృద్ధిని సాధించిన ఎమ్మెల్యేగా మరో సారి గెలిపిస్తే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తానని హామీనిచ్చారు. మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, వీ.ప్రకాష్, మాజీ స్పీకర్ మధుసుధనాచారి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను గెలిపిస్తే పట్టణానికి ప్రగతి బాటలు

లేని లోటు గత శాసనసభా కాలంలో స్పష్టంగా కనిపించిందన్నారు. ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు చర్చించాల్సిన వేదిక శాసన సభ. ప్రజాప్రయోజనాలను కాపాడే వేదికగా ప్రజలకు భరోసానివ్వాల్సిన వేదిక అన్నారు. కానీ గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభా వేదిక మీద ప్రజాసమస్యల చర్చ నామమాత్రమే అన్నారు. అధికార, ప్రతిపక్ష శాసన సభ్యుల పరస్పరం నిందారోపణలు, తిట్లకు వేదిక అయ్యిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌తో సహా, శాసనసభ సమావేశాలే నామమాత్రంగా జరిగాయాన్నరు. కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల సమస్యలు, ప్రజా ప్రయోజనాల కోసం గొంతెత్తగలరని అన్నారు. ఇతర పార్టీలు స్వార్థ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలే తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవు అన్నారు. ప్రజాస్వామ్యం బతకాలంటే కమ్యూనిస్టులు కూడా అసెంబ్లీ లో బలంగా ఉండాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు మరింత తీవ్రమైనట్టు ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిందని, కార్మిక చట్టాలు రద్దు చేసిందని, మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూలేని స్థాయికి మోడీ పాలనలో నిరుద్యోగం, మహిళల మీద దాడులు, కుల దురహంకార దాడులు పెరిగాయని అన్నారు. ఆదానీ, అంబానీలాంటి బడా పెట్టుబడిదారుల కోసం దేశ ప్రజల ప్రయోజనాలు పణంగా పెడుతున్నదన్నారు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఓట్ల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చారని, అమలు మాత్రం ఇప్పుడు జరగదని అన్నారు. పార్లమెంటు లో కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పి ఉపేందర్, గంగాపురం మహేందర్, పాముకష్ణమూర్తి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, దూసరి నాగరాజు, బిట్ల గణేష్ ఎండి గౌసియా, గంపల సురేష్, భూరాత్రి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో 'రెడ్యా'కు అగ్నిపరీక్ష

ప్రత్యేక చరిత్ర వుంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి పోటీ చేసిన రెడ్యానాయక్ 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కాగా, గత ఎన్నికల్లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసి ఆరోమారు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తాజా ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా 'రెడ్యా' బరిలోకి దిగారు. ఈ నియోజకవర్గంలో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నేతలు నూకల రామచంద్రారెడ్డి, రామసహాయం సురేందర్‌రెడ్డి చెరోసారి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం గమనార్హం. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నూకల రామచంద్రారెడ్డి అకాల మరణంతో 1974లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం సురేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ పార్టీ నుండి 5 సార్లు, టిఆర్ఎస్ నుండి ఒకసారి మొత్తం 6 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ధరంసోత్ రెడ్యానాయక్‌కు తాజా ఎన్నికలు అగ్నిపరీక్షగా మారాయి. బిఆర్ఎస్ పార్టీ 'రెడ్యా'ను అభ్యర్థిగా ప్రకటించినా, ఆయన ప్రచారంలో పలు తండాలు, గ్రామాల్లో స్థానికులు ఏం అభివృద్ధి చేశావని నిలదీయడం చర్చనీయాంశంగా మారింది. ఈసారి చాలా తండాల్లో ఆయనకు ఈ పరిస్థితి ఎదురైంది. ఈ క్రమంలో 'రెడ్యా' చేసిన వ్యాఖ్యలు సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ఈ ఎన్నికల్లో ఆయనకు ప్రతికూల పరిస్థితి ఏర్పడడానికి అవకాశమిచ్చింది. తాజాగా కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్‌పై 'రెడ్యా' చేసిన వ్యాఖ్యలు సైతం నియోజకవర్గంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. లోకల్ నాయకున్ని నేనుండగా, నాన్ లోకల్‌కు ఎలా ఓటేస్తారంటూ 'రెడ్యా' చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. రెడ్యానాయక్ కూతురు మాలోత్ కవిత గతంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించింది. మహబూబాబాద్‌కు కవిత నాన్ లోకల్ కాదా ? అనే చర్చ సర్వత్రా చర్చనీయాంశంగా మారడం గమనార్హం. సీనియర్ నేత, మాజీ మంత్రి రెడ్యానాయక్ తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. ఈసారి ఎన్నికలు 'రెడ్యా'కు సవాల్‌గా మారాయి.

బిఆర్ఎస్‌లో విభేధాలు

బీఆర్ఎస్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌కు, బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్‌ల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. ఇటీవలి వరకు పార్టీ వీరిద్దరి నాయకత్వంలో రెండు వర్గాలుగా చీలి పోయి వుంది. ఎన్నికలకు ముందు వంకు కూడా మంత్రి సత్యవతిపై 'రెడ్యా' పలు ఆరోపణలు చేశారు. నన్ను ఓడించడానికి పార్టీలోని నేతలే కుట్ర పన్నుతున్నారని సైతం ఆరోపించిన విషయం విదితమే. పోటీ చేయాల్సి వస్తే డోర్నకల్ నుండే పోటీ చేస్తానని ప్రకటించిన మంత్రి సత్యవతి రాథోడ్ సీఎం కేసీఆర్ ఆదేశానుసారం పోటీ చేయడం లేదు. మంత్రి సత్యవతి రాథోడ్‌తో బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్ సయోధ్య కుదుర్చుకోలేదని ప్రచారం జరుగు తుంది. ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం మంత్రి సత్యవతి రాథోడ్ ఆ నియోజక వర్గంపైనే దృష్టి కేంద్రీకరించారు. ఈ క్రమంలో 'రెడ్యా'కు మంత్రి వర్గం సహకరిస్తుందా ? లేదా ? అన్న సందేహాలున్నాయి.

కాంగ్రెస్ కోటగా డోర్నకల్

డోర్నకల్ నియోజకవర్గం ఒకనాడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. 2009లో ఇక్కడ టిడిపి నుండి పోటీ చేసిన సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను ఓడించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్ తన సమీప టిఆర్ఎస్ ప్రత్యర్థి సత్యవతి రాథోడ్‌పై 23 వేల 531 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లో చేరిన 'రెడ్యా', 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్‌పై 17 వేల 381 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తాజా ఎన్నికల్లో అపార అనుభవమున్న బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో చేరిన రామచంద్రునాయక్ మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. గత ఎన్నికల్లో ఓడిపోవడంతో స్థానికుల్లో ఆయనకు కొంత సానుభూతి కలిసొచ్చే అవకాశముంది. దీంతో ఈసారి గెలుపు 'రెడ్యా'కు సవాల్‌గా మారింది.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ
1957	ఎన్. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్
1962	ఎన్. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్
1967	ఎన్. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్
1972	ఎన్. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్ (ఏక)
1974	(ఉ.ఎ)ఆర్. సురేందర్‌రెడ్డి	కాంగ్రెస్ (ఏక)
1978	ఆర్. సురేందర్‌రెడ్డి	కాంగ్రెస్
1983	ఆర్. సురేందర్‌రెడ్డి	కాంగ్రెస్
1985	ఆర్. సురేందర్‌రెడ్డి	కాంగ్రెస్
1989	డిఎస్ రెడ్యానాయక్	కాంగ్రెస్
1994	డిఎస్ రెడ్యానాయక్	కాంగ్రెస్
1999	డిఎస్ రెడ్యానాయక్	కాంగ్రెస్
2004	డిఎస్ రెడ్యానాయక్	కాంగ్రెస్
2009	సత్యవతి రాథోడ్	టీడీపీ
2014	డిఎస్ రెడ్యానాయక్	కాంగ్రెస్
2018	డిఎస్ రెడ్యానాయక్	బీఆర్ఎస్

ఓటమి భయంతోనే అసత్యపు ఆరోపణలు

బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ, వారిని బెదిరించినట్లు చేసిన ఆరోపణలు దొంగే, దొంగ.. దొంగ అన్నట్లుందని జోస్యం చెప్పారు. రమణారెడ్డి నీ దిగజారుడు రాజకీయాలు మానుకో అని హెచ్చరించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని ఈ విషయమై జిల్లా ఎస్పీకి, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు జీఎస్సార్ తెలిపారు.

జీఎస్ఆర్ గెలుపు కోసం కూతురు ప్రచారం

చిట్యాల : తండ్రి గండ్ర సత్య నారాయణ గెలుపు కోసం కూతురు విస్తత ప్రచారం కార్యక్రమం చేపట్టారు సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్తన్న గెలుపు కోసం తన కూతురు అనూష ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ గండ్ర సత్తన్న చేతి గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనూషకు రైతులు రైతు కూలీలు వ్యాపార వర్గాలు గండ్ర సత్తన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మద్దతు పలికారు. మా నాన్న రెండుసార్లు ఓటమిపాలైననా ఆ ప్రాంత ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతినిత్యం సేవలందిస్తున్నాడని అన్నారు. మళ్లీ మూడోసారి మీ ముందుకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్నాడని, గండ్ర సత్యనారాయణ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి ఈ భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్తన్న ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖి రాల మధు వంశీకష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ,జిల్లా కార్యదర్శి చిలుకల రాయకుమురు, సమన్వయ కమిటీ సభ్యులు కాత్రేవుల సాయిలు, పలేపురాంబబు, ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్దొబ్బెట రమేష్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ ఏ కు రవి, ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షుడు బొట్ల రవి ః, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ,గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, చిట్యాల ఎంపిటిసి-2 దొబ్బేటఅనిల్ నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదు..

రేగొండ : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని పీసీసీ సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం రేగొండ, గోరి కొత్తపల్లి మండలాలలోని రూపిరేడ్డిపల్లి, చెన్నాపూర్, దామరంచపల్లి, చెంచుపల్లి, రామ గుండాల పల్లి, తిరుమలగిరి, సోమవారం గోరుకొత్తపల్లి మండలం సుల్తాన్పూర్, వెంకటేశ్వర్ల పల్లి, కోనరావుపేట, కొత్తపల్లి, రాజక్క పల్లి, విజయపల్లి, బాలయ్య పల్లి, చిన్నకోడపాక గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా దీవన యాత్ర నిర్వహించారు. సత్యనారాయణరావు పాల్గొని ర్యాలీగా వెళ్తూ ఓటు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లోని కార్నర్ సమావేశాల్లో గండ్ర మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా మోసం చేసిన



రమణారెడ్డిని ఓడించాలని అన్నారు. గండ్ర వెంకట రమణారెడ్డి అవకాశవాద రాజకీయాలు మానుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని సహించేది లేదని అన్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాం నరసింహారెడ్డి, గాజర్ల అశోక్ గౌడ్, కాసర్ల రామ్ రెడ్డి, చాడ రఘునాథ రెడ్డి, దూడపాక శంకర్, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్, జిల్లా నాయకులు పున్నం రవి, సురం వీరేందర్, పుల్లూరి బాబురావు, మండల అధ్యక్షులు ఇప్పకయాల నర్సయ్య, మాజీ జెడ్పిటిసి పత్తి వినోద ప్రభాకర్, సర్పంచ్ బండారి కవిత దేవేందర్, ఎంపీటీసీ గంట గోపాల్, మండల నాయకులు కోలేపాక సాంబయ్య, మేకల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

నేను మీ ఇంటి ఆడ బిడ్డను...

రైతు రుణమాఫి, ప్రతి ఏటా పట్టాదారులకు 15 వేల రూపాయలు, కౌలు రైతులకు 12 వేల రూపాయలు, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అను సంధానం చేసి వ్యవసాయాన్ని పండుగ చేస్తాం అని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు అందిస్తామని అన్నారు. చేయూత పథకం ద్వారా వద్దులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ 4000 రూపాయల పెన్షన్ అందిస్తామని అన్నారు.యువ వికాసం ద్వారా విద్యార్థులకు ఫీజ్ రీ ఇంబర్సుమెంట్ అందించి పేద విద్యార్థులందరికీ ఉచిత ఉన్నత విద్యను అందించి 5 లక్షల రూపాయల వరకు విద్యార్థులకు అందిస్తామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఏటా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని



అన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తాం అని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు.

ఓడించేందుకు బీఆర్ఎస్ కుట్రలు

ములుగు నియోజకవర్గ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న నన్ను ఓడించేందుకు బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో నిస్వార్థంగా సేవ చేశారని మెచ్చుకున్న మంత్రి హరీష్ రావు నేడు ప్రజాక్షేత్రంలో నన్ను గెలవలేక కుటిలయత్నాలకు పాల్పడుతుండటం దురదష్టకరమని ఆమె అన్నారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని మంత్రి హరీష్ రావు సెంటిమెంట్ పేరుతో, ఉద్యమం పేరుతో నేడు మంత్రిగా పదవులు అనుభవిస్తున్నాడని ఆరోపించారు. నిరుపేద, గిరిజన తెగకు చెందిన తనను అభివృద్ధి చెందకుండా సిడిఎఫ్ నిధులు నిలిపివేసి నియోజకవర్గ ప్రజల అభివద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నించడం దురదష్టకరమన్నారు. తనకు సన్నిహితంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పని చేసిన వ్యక్తులను లక్షల రూపాయలు పెట్టి కొంటున్నారని ఆరోపించారు. స్లీపింగ్ ఇన్‌చార్జిగా మంత్రి హరీష్ రావు పనిచేస్తూ సీతక్క ఓటమి కోసం రూ.50 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశారని, మరో వంద కోట్లు ఖర్చు పెట్టాలని చూసినా ప్రజాభిమానం ఉన్న సీతక్క ఓటమిని అడ్డుకోలేరని హితవు పలికారు. పిసిసి రవళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనగు తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

అసత్య ప్రచారాలను నమ్మి మోసపోకండి

నవతెలంగాణ-చెన్నారావుపేట



బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు నమ్మి మోసపోకుండా చూడడంతో పాటు ఏవిధంగా మోసం చేస్తుందో కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో తిమ్మరాయని పహాడ్, పాపయ్య పేట గ్రామాలలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు. మూడోసారి అధికారం కోసం టిఆర్ఎస్ మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలు చేస్తుందన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు విషయాన్ని తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.. కార్యకర్తలు కష్టపడి పని చేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, సర్పంచ్‌లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

31 మంది అభ్యర్థుల ఆమోదం.. ఆరుగురు తిరస్కరణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 31 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొంది ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు వివిధ కారణాలచే తిరస్కరించబడినయని జిడబ్ల్యూఎంసీ కమిషనర్, ఆర్వో షేక్ రిజ్వాన్ భాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీఎస్పీ అభ్యర్థి పుష్పలత, కాంగ్రెస్ అభ్యర్థిని కొండా సురేఖ, బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్ నామినేషన్లు ఆమోదం పొందాయని ఆయన పేర్కొన్నారు.

ఆమోదం పొందిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్లు

విద్యార్థి రాజకీయ పార్టీ నుండి ఇజ్జగిరి కమలాకర్, ఎంసీపీఐ(యూ) సుంచూ జగదీష్, న్యూ ఇండియా పార్టీ నుండి పనికెల శ్రీనివాస్, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ నుండి వావిళ్ళ రాజేందర్, ధర్మసమాజ్ పార్టీ నుండి కేడల ప్రసాద్, ఏలియన్ డెమోక్రటిక్ పార్టీ నుండి కౌటం రవీందర్ ల నామినేషన్లు ఆమోదం పొందాయి.

ఆమోదం పొందిన స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు

అదేవిధంగా కె.రవి, ప్రమీల జన్ను, సంద్ర జాన్సన్, అర్.రవీందర్, రాజమల శ్రీనివాస్, బోళ్ల రామ కష్ణ, ఆడేపు నగేష్, పల్లకొండ మల్లేశ్వరి, పబ్బ భానులక్ష్మి, ఎదులపురం కార్తీక్, పోలెపాక చంద్రకళ, తోట లింగమూర్తి, అనిల్ చింతల, భవంతుల రాధిక, వన్నాల శ్రీనివాస్, సాడ ప్రదీప్, శ్వేత జోగు, కుడికాల రాధాకృష్ణ, పరంజ్యోతి జన్ను, శ్రీకాంత్ పూసల, కమిలికర్ రంజిత్ కుమార్, స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయని ఆర్వో షేక్ రిజ్వాన్ భాషా ఒక ప్రకటనలో విడుదల చేశారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి



బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట నియోజకవర్గం నుండి తనకు మరోసారి అవకాశం కల్పిస్తే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్యనగర్‌లో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గంగ్రాతి భాస్కర్ ఆధ్వర్యంలో ఆరూరి రమేష్ సమక్షంలో బిజెపి నుండి యువత భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆరూరి రమేష్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి బీఆర్ఎస్ లో భారీగా చేరుతున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజల ఆపదలో, కరోనా కష్టకాలంలో ప్రజల వెంటే ఉన్నానన్నారు. వర్ధన్నపేట నుండి తనకు రెండుసార్లు అవకాశం కల్పిస్తే ఎలాంటి రాజకీయ తగాదాలకు ఘర్షణలకు తావివ్వకుండా అభివృద్ధిపైనే దృష్టి సారించానన్నారు. వరంగల్ అంటేనే విప్లవాల గడ్డ అని, కాంగ్రెస్ అభ్యర్థి పోలీసు శాఖలో ఎస్సై స్థాయి నుండి పోలీస్ కమిషనర్ స్థాయికి వెళ్లేందుకు ఎంతోమంది విప్లవకారులను, ఉద్యమకారులను ఎన్ కౌంటర్ పేరుతో వారి రక్తాన్ని చవి చూసి, వారి కుటుంబాలను బలి తీసుకున్నాడన్నారు. బిజెపి అభ్యర్థి గతంలో ఐదేళ్లు ఎమ్మెల్యే గా ఉండి ఏం అభివృద్ధి చేశాడో ప్రజలంతా గమనించాలన్నారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి పనిచేయాలని కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందన్నారు. బిజెపి నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మామిడాల లింగమూర్తి, మారు జోడు నవీన్, మాచన రాజేష్, కొంతం నాగరాజు, చల్ల సంతోష్, హన్మకొండ విజయ్, స్వామి, అర్జున్, తదితరులున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, జిల్లా నాయకుడు దుబ్బ శ్రీనివాస్, ఎన్నికల ఇంచార్జ్ ఊకంటి వనంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, సుందరయ్య నగర్ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, కార్యదర్శి గంగ్రాతి నవీన్, డివిజన్ యూత్ అధ్యక్షుడు సత్పటి సంతోష్, నాయకులు ఎండి అజాం, కొంగర సుదర్శన్, ఎండి అఫ్జల్, ఎండి సలీం, అంకేశ్వరపు సతీష్, రంగరాజు విజయ, కొత్తపల్లి అనిల్, కొత్తపల్లి సునీల్, డోజర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు.. మూకుమ్మడిగా 1600 వందల కుటుంబాలు చేరిక

సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ



చిన్నవడ్డేపల్లి సమీపంలోని ఎంహెచ్‌నగర్ భూపోరాట కమిటీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, భోగి సురేష్‌లు సంయుక్తంగా శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు ఎంహెచ్ నగర్ గుడిసెవాసుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, వరంగల్ తూర్పు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. .ఈ సందర్భంగా గుడిసెవాసులకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి నాయకులు మోసం చేసి తమను ఆగం చేసారని ఎమ్మెల్యే నరేందర్ కు తమ సమస్యలను తెలిపి గుడిసెవాసుల పక్షాన నిలబడి ఇప్పటికే చాలామందికి పట్టాలు ఇప్పించిన నరేందర్ వెంటే వుంటామంటూ 1600వందల కుటుంబాలు ముక్తకంఠంతో ఎమ్మెల్యే నరేందర్ కు ఓటేస్తామని ప్రతిజ్ఞ చేసి మూకుమ్మడిగా ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ నాయకులను నమ్మి మీ గుడిసేవాసులు ఎంత మోస పోయిల్లు ఎంత ఆగమయ్యారనేది నాకు తెలుసు అక్కడున్న కొంతమంది నాయకులు నామీద దుష్ప్రచారం చేస్తున్నారు. నా చరిత్రలో ఒక్క గుడిసే జోలికి పోలే. గుడిసెవాసుల పక్షాన నిలబడి పట్టాలు అందించాను. గతంలో మాట ఇచ్చిన విధంగా గొప్పగా రోడ్లు, మోరీలు మౌలిక వసతులు ఏర్పాటు చేశాను. జక్కలొద్దిలో కూడా సీపీఎం నాయకులను నమ్మి మోస పోయారు. వాళ్ళు నన్ను సంప్రదించి నా వెంట ఉంటామని మూకుమ్మడిగా 8వేల మంది నాకు మద్దతు తెలిపారు. నేను నియోజకవర్గంలో గుడిసె సెంటర్‌లో దరఖాస్తు కేంద్రం పెట్టి అప్లై చేసి, కనీస అవసరాలు ఏర్పాటు చేసి పట్టాలు ఇచ్చిన చరిత్ర నాది. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి మీకు స్థలం కేటాయించి పట్టాలు చేతిలో పెట్టె జిమ్మేదారి నాది. 16వందల కుటుంబాలకు న్యాయం చేస్తాను. మీరందరు ఒక్కటిగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వచ్చాక ఆస్తుల విలువ పెరిగింది: తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆజాంజాహి మిల్లుగ్రౌండ్‌లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఏర్పాటు ద్వారా చుట్టుపక్కల ఆస్తుల విలువ పెరిగిందని వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం మాజీ కార్పొరేటర్, 20వ డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జ్, బయ్య స్వామి ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన సమావేశానికి నరేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వివిధ పార్టీలకు చెందిన యువ కులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఈప్రాంతంలో ఎక్కువగా కార్మి కులు కర్షకులు ఉంటారని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గొప్పగా అందుతున్నాయన్నారు. తూర్పులో పోటీ చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులలో ఒకరిది వర్ధన్నపేట కాగా, మరొకరిది వంచనగిరి అన్నారు. కానీ తాను లోకల్ అని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడి వాళ్ళ కోసమే పనిచేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో ధూపం నరేష్, ధూపం క్రాంతి, కుసుమ నగేష్, తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టిపి మెంబర్స్ గోరంటాల మనో హర్ నాయకులు కొరివి పర మేశ్వర్, సోను, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మోసపోయిన వారికి అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం : పరకాల అభ్యర్థి చల్లా

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని హరిజాతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారికి ఎమ్మెల్యే చల్లా తన నివాసంలో వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మూడోసారి ముచ్చటగా బీఆర్ఎస్ పార్టీని గెలిపించి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కేసీఆర్ నాయకత్వాన్ని కొనియాడారు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలు నమ్మవద్దని అవి వారంటీ లేని పథకాలని వారి పథకాలను ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు బిఆర్ఎస్ పై చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటినుండి చేసిన అభివృద్ధి దానికి నిదర్శనమన్నారు, కాంగ్రెస్ బిజెపి పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో తిరిగే నైతిక బాధ్యత ఆ పార్టీలకు లేదని ముక్తకంఠంతో అన్నారు. పార్టీలో చేరిన వారిలో అంగోత్ అశోక్, రాజు, నవీన్, రవి, రాజశేఖర్ జీవన్, అక్షయ్, వంశీ, రాజు మహేందర్, రాజేందర్ ప్రశాంత్, మనోజ్,కుమార్, సతీష్, రాజు, హరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హజ్జా తండా సర్పంచ్ కవిత మహబూబ్, వీరన్న నరసింహ, శిరీష మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మండల దళిత బంధు చైర్మన్ కోట ప్రమోద్, హరి రాజు, బద్రు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీని వీడుతున్న అసంతృప్తి నేతలు.. కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు



పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి

నవతెలంగాణ-సంగెం

ఎన్నికల వేళ అధికార బీఆర్ స్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. మండలంలోని మొండ్రాయి, నల్లవెల్లి గ్రామాలకు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార పార్టీ పై వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ నాయకులు సరిగ్గా వినియోగించుకుంటున్నారు అధికార పార్టీలో ఉన్న లోకల్ నాయకులు దురుకుగా ప్రవర్తిస్తున్నారని, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో పార్టీని వీడుతున్నారు. పుండు మీద కారం చల్లినట్టు అసంతృప్తితో ఉన్న నేతలను చిన్నచూపు చూసి వారిని తక్కువ చేసి మాట్లాడడం వారు జీర్ణించుకోలేక అధికార పార్టీని వీడుతున్నారని కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీని వీడుతున్నామని తెలిపారు. పార్టీలో చేరిన వారికి పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి కండువా కప్పి వారిని సాధారంగా ఆహ్వానించారు. మొండ్రాయి గ్రామానికి చెందిన వడ్లకొండ వాసు ఇటీవల గ్రామ పార్టీ అధ్యక్షుడై తన మార్కును చూపించడంలో తనదైన శైలిని చూపిస్తూ అధికార పార్టీ సీనియర్ నాయకులను, వార్డు మెంబర్లను, కాంగ్రెస్ పార్టీలోకి ఆకర్షిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మొండ్రాయి నుండి కొనుకటి సంపత్, యార సంపత్, పరికి ఏలియ, పరికి శోభన్ నల్లవెల్లి గ్రామం నుండి మెరుగు మల్లయ్య, కాగితాల శ్రవణ్, నీరటి సమ్మయ్య, వల్లే అశోక్, గోనె రాజేందర్, పెండ్లి రాజు, శ్రావణ్, రవి, శ్రీకాంత్, సింగిరెడ్డి రాజు, ఎరుకల ప్రతాప్, పెళ్లి శ్యామ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వడ్లకొండ వాసు, మడత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

హనుమకొండ

మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని ప్రగతి సింగారం గ్రామ ఉపసర్పంచ్ మోరే శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు భయగాని విక్రమ్, పిట్ట సుధాకర్, గాదం కొమరయ్య, దుప్పటి సుమన్, మాదారపు చిరంజీవి, లోకలబోయిన రాజు, రాము, అశోక్, దుర్గారావు, ప్రభాకర్, అనిల్, సందీప్, రవి, రాజయ్యలతోపాటు మరో 20 మంది నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీఎస్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అధికారం చేపట్టగానే ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో జీఎస్ఆర్ పెద్దకూతురు గండ్ర అశ్విని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో తన తండ్రికి ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు దుబాసి కష్ణమూర్తి, చిందం రవి, మారపల్లి రవీందర్ పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల తిరస్కరణ

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ఎన్నికల కమిషన్ సాధారణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 3 నుండి 10 వరకు నామినేషన్ల ప్రక్రియ మొదలై ముగియడంతో ఈ నెల 13 సోమవారం వరకు తిరస్కరణ అయిన వారి పూర్తి సమాచారాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమవారం తెలియజేశారు వారి వివరాల ప్రకారంగా పరకాల నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆమోదం పొందిన పార్టీ వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఈ నెల 10 వరకు మొత్తం 41 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో వివిధ కారణాలతో ఐదుగురిని తిరస్కరించినట్లు వారు తెలిపారు తిరస్కరించిన వారిలో పగడాల స్వర్ణలత బిజెపి అభ్యర్థి, మంద సంధ్యారాణి స్వతంత్ర అభ్యర్థి, అయి సాంబయ్య స్వతంత్ర అభ్యర్థి కుమ్మరి కన్నయ్య, స్వతంత్ర అభ్యర్థి బోనగాని యాదగిరి, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రి ఫాన్స్ పార్టీ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్టు తెలిపారు. వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 41 మంది నామినేషన్ వేయగా ఐదు తిరస్కరణ గురి కావడంతో మొత్తం నామినేషన్లు 36 నామినేషన్లని తెలిపారు ఈకార్యక్రమంలో ఎన్నికల ఇన్‌ఛార్జి అధికారులు గోపాలకృష్ణ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం తధ్యం: ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం తధ్యమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ లోని నివాస క్యాంపు కార్యాలయంలో పట్ట ణానికి చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులతో పాటు టిడిపి మొత్తం క్యాడర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి చేసేది విజయాన్ని సాధించేది కేవలం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజలను మోసం చేసే పార్టీ అని ఇన్నేళ్ల కాలంలో కాంగ్రెస్ పాలన ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధికి నిరుపేదలు నోచుకోకపోవడం చాలా బాధాకరమన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-శాయంపేట



నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బొంతల కుమార్, బొంతల శ్రీను, కమలాపూర్ రామారావు, డోలే పెద్దరాజు ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త పాత తేడా లేకుండా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ గెలుపుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గండ్ర గెలవాలని ప్రత్యేక పూజలు మండలంలోని మైలారం గ్రామంలో సోమవారం ఉమామహేశ్వర దేవస్థానంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపడితే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతాయని, అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీనివాసరెడ్డి, మసికే సుమన్, ఊకంటి మహిపాల్‌రెడ్డి, సమ్మయ్య, పద్మాకర్‌రెడ్డి, ప్రవీణ్, ప్రతాప్, సందీప్, తిరుపతిలు పాల్గొన్నారు.

అజీజ్‌ఖాన్ నీస్థాయి తెలుసుకొని మాట్లాడు: మైనార్టీ నాయకులు

నేడు హోంమంత్రి మహమూద్ అలీ రాక



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో మైనారిటీలకు బీఅర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అజీజ్ ఖాన్ తన స్థాయి తెలుసుకుని మాట్లాడాలని కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా పశ్చిమ నియోజకవర్గం లో గెలుపు బీఅర్ ఎస్ పార్టీదేనని హన్మకొండ జిల్లా మైనారిటీ నాయకులు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ ముఖ్య నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖుద్దుస్, ఎండి.నయీమ్, అన్వర్‌లు మాట్లాడుతూ నేడు(మంగళవారం) వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగే ముఖ్య మైన కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ అలీ రాబోతున్నారన్నారు. ముస్లింలందరూ ముస్లింల ఆత్మీయ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లి కాంగ్రెస్ లో చేరిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. గల్లీలో పనికిరాని అటువంటి వ్యక్తిని చైర్మన్ చేసిన ఘనత వినయ్ భాస్కర్ కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ను విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్, కల్ప లత సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, మహమ్మద్, అఫ్జల్, సోనీ, బియా బని, హుస్సేన్, ఖలీల్, హిప్రోజ్, తస్లీమ్, అయేషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు మామునూర్ లో కాంగ్రెస్ బహిరంగ సభ

ముఖ్య అతిథిగా హాజరుకానున్న టీపీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం మామునూరు లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ఆశీర్వాద సభ మంగళవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ వరంగల్ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఆర్ నాగరాజులు సంయుక్తంగా తెలిపారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో సోమవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు తనకు పూర్తి స్థాయిలో తెలుసని నాగరాజు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ దళిత బంధు అనే పథకాన్ని తన సన్నిహితులకు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. చెరువులు కుంటలు మింగారని విమర్శించారు. నిజమైన ధకితులకు లబ్ది జరగలేదన్నారు. 14 చెరువులు మింగారని ఆరోపించారు. రోడ్డు విస్తరణలో దళితుల ఇల్లు కూల్చివేసి ఇప్పటి వరకు వారి కుటుంబాలకు నయా పైసా పరిహారం ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తనకు ఒక విజన్ ఉందని చెప్పారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ఒక గ్రామంలో కూడా రోడ్లు వేయలేదన్నారు. ఐనవోలు, నందనం తదితర గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేదన్నారు. నియోజకవర్గంలో తాను ఎక్కడికెళ్లినా ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని చెప్పారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో పార్టీ నాయకులంతా సమన్వయంతో పనిచేసి తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఆరూరి రమేష్ పైన లక్ష మెజారిటీ తో గెలవబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను అరూరి రమేష్ తన సొంత మనుషుల పేరున మార్చుకున్నారని ఆరోపించారు. ఆ భూములను రమేష్ నుంచి మళ్లీ వెనక్కి తీసుకొని దళితులకు ఇప్పిస్తామన్నారు.



ఆరూరి రమేష్ పైన అనేక ఆరోపణలు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కటకటాల్లోకి పంపిస్తామని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం నిర్వహించనున్న ఆశీర్వాద సభను గొప్పగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ దర్మసేన , ఎల్డీఎం కోఆర్డినేటర్ కుందూరి వెంకట్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు , పింగిలి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు డా. అనిల్ కుమార్, దన్నపేట మండల బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ డయాబెటిస్ అసోసియేసన్ ఆధ్వర్యంలో.. నేడు మెగా డయాబెటీస్ స్క్రీనింగ్ శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నవంబర్ 14 ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ డయాబెటిస్ అసోసియేషన్ వారు మెగా డయాబెటిస్ స్క్రీనింగ్ అవగాహహన శిబిరం నిర్వహించనున్నారు. ల్లాలోని ఐదు ప్రధానమైన కేంద్రా లలో గోపాలపూర్‌చౌరస్తా, ఎర్రగట్టు గుట్ట , వడ్డేపల్లి చర్చి కాంపౌండ్, యూనివర్సిటీ ఎక్స్‌రోడ్, ఎంజీఎం సర్కిల్ లలో ఏర్పాట్లు చశారు. ఇందులో 1000 మందికి పైగా సామాన్య ప్రజలకి షుగర్ పరీక్షలు నిర్వహించడానికి సన్నాహాలు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు , డాక్టర్ రెడ్డి , డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బత్తుల శ్రీధర్, డాక్టర్ జి.చం ద్రశేఖర్, డాక్టర్ పవన్ కుమార్ , డాక్టర్ గంజి ప్రవీన్‌కుమార్, డాక్టర్ శ్రవణ్ అంకాతి, డాక్టర్ ఓరుగంటి రఘుపతి పాల్గొన్నారు. కావున వరంగల్, హను మకొండ ప్రజలు ఈసదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సింది అసోసి యేషన్ బాధ్యులు తెలిపారు.

బీఅర్ఎస్ ఎమ్మెల్యే అరూరికి జైలు శిక్ష తప్పదు: ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-హసన్ పర్తి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని దోపిడీ చేసిన అధికార పార్టీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కు జైలు శిక్ష తప్పదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఅర్.నాగరాజు అన్నారు. మండంలంలోని మల్లారెడ్డి పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండా ప్రభాకర్ అధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వర్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. మండలం బీసీ సెల్ మాజీ ప్రెసిడెంట్, కొత్తపల్లి గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ గౌడ రాజు, మల్లారెడ్డిపల్లి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మేడిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముస్కు రాజేందర్, అన్నా ఐలయ్యలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల దోపిడీ పెరిగి నిరుపేదలు, మధ్య తరగతి వారు అనేక ఒత్తిడులకు గురై మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి పాలకులతో ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం లేదని పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నాగరాజు పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మీరందరూ కష్టపడి పని చేయాలన్నారు.

ఈకార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎల్‌డీఎం కోఆర్డినేటర్ కుందూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ మం డల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కనపర్తి కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మాజీ జెడ్పీటీసీ వింజమూరి వెంకటేశ్వర్లు, నాయకులు వట్టే శ్రీనివాస్, రామంచ దయాకర్, అరెల్లి వెంకటస్వామి, కోడెల మురళి, బల్సుకురి శ్రీనివాస్, గొర్రె కిరణ్, గొర్రె రమేష్, సాయిని రామ్‌రాజు, వేల్పుల సంపత్, దూడల్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌కి ఓటేస్తే రాష్ట్రం అంధకారమే

నవతెలంగాణ - నర్మెట్ట

కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పొరపాటున ఓటు వేస్తే మళ్లీ రాష్ట్రం అంధకాంమవుతుందని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య, అన్నారు . మండలంలోని మలకపేట, హనుమంతపూర్,బొమ్మకూర్, అమ్మపురం వెల్దండ, కన్నాబోయిన గూడెం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పాల నలో కరువు, కరెంట్ కోత, రైతు ఆత్మహత్యలు పెరిగి తెలంగాణ అభివద్ధికి నోచుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివద్ధిలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు ప్రాజెక్ట్ లు నిర్మించి వ్యవసాయాభివద్ధికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు ఓటేసి ఆగంకావద్దని, దూరదష్టితో దేశం గర్వించే విధంగా రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఈ నెల 30 తేదీన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన యువకులు బీఆర్ఎస్ లో చేరగా, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కొమ్మూరి గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తరిగొప్పుల



జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ను మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, సీనియర్ నాయకులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కొమ్మూరి ప్రతాపరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి మూడు నెలల్లోనే 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యేగా గెలిపించుకున్న తర్వాత మొదటి నెలలోనే గ్రామ సమస్యలను వారి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏ గ్రామంలో అయితే కొమ్మూరుని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారో ఆ గ్రామానికి తన మొదటి నెల జీతాన్ని ఇస్తానన్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరంతల వీరన్న,పలుచని రమేష్,శివ్వన్న,గాలి ఐలయ్య, నరసింహులు గౌడ్,రాజు యాదవ్, వెంకటస్వామి, సురేష్, యాదగిరి, రమేష్, నరేష్, కరుణాకర్, పరమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

నామినేషన్ తిరస్కరణకు కుట్రలు చేశారు

నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతా

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



నామినేషన్ తిరస్కరణకు ఎన్నో కుట్రలు చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారని, పాలకుర్తి నియోజకవర్గం ప్రజల మద్దతు, ఆశీర్వాదంతో ధైర్యంగా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమం అనంతరం సోమవారం యశస్విని రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నా నామినేషన్ తిరస్కరించాలని చేసిన కుట్రలను ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని, పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని నవంబర్ 9న జరిగిన బహిరంగ సభ కాంగ్రెస్ పార్టీ విజయానికి సాక్ష్యం అన్నారు. కుట్రలను ,కుతంత్రాలను ఎదుర్కొనేందుకు ప్రజలు ధైర్యాన్ని ఇచ్చారని తెలిపారు. ప్రజా క్షేత్రంలో న్యాయమే గెలుస్తుందని, నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని, పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యశస్విని రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి గౌడ్, మహేందర్ రెడ్డి, హరీష్, రాజేష్ నాయక్ ,రమేష్, నలమాస రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ - నర్మెట్ట



రెండో పదవి కోసం పాకులాడుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి డిపాజిట్లు రాకుండా ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుమారుగా 1500 పైగా కాంగ్రెస్ పార్టీలో వడ్డెర సంఘం నుంచి 150 పద్మశాలి సంఘం నుంచి 300, హమాలీ సంఘం నాయకులు 50 నర్మెట్ట యూత్ నాయకులు 200,రజక సంఘం నుంచి 300 హనుమంతపూర్ నుంచి 100, ఇప్పాలగడ్డ నుంచి100 , గుంటూరు పల్లి నుంచి 50 తరిగొప్పుల, మండలం అబ్దుల్ నాగారం నుంచి 50, బోతల పర్రె నాయకులు 150 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కుమ్మరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, స్థానికేత్రుడైన పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే జనగామ నియోజకవర్గం అభివద్ధి చెందదని జనగామ నియోజకవర్గంలో పుట్టిన నన్ను గెలిపిస్తే జనగామ ను అభివద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి ఓ బీ సి సేల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్, , , కిషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్శారాములు, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజయ్య మాజీ సర్పంచి కుమారస్వామి, అజనేయులు, కాంగ్రెస్ నాయకులు బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక. రైతు. కూలీల వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాదబిజెపి పార్టీని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలంలోని మంచిపుల గ్రామంలో సిపిఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకర్ల పద్మ అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని. కనీస మద్దతు ధరల చట్టం చేస్తానని అమలు చేయలేదన్నారు. ఎరువుల సబ్సిడీని కుదించడం వల్ల రైతాంగానికి ఆహార భద్రతకు తీవ్ర ముప్పు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పనిగంటల విధానాన్ని పెంచి కార్మికులు యూనియన్ పెట్టుకునే అవకాశాన్ని లేకుంట చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఉపాధిని చూపిస్తున్న గ్రామీణ ఉపాధి పథకానికి నిధులకు కోతలు పెట్టిందని అన్నారు. కనీసం 200 రోజులు పని కల్పించాలని కానీ కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే నిధులు తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, గ్రామ కమిటీ సభ్యులు బాణాల వెంకన్న, కాకర్ల రమేష్, కాకర్ల బాబు, కాకర్ల పెద్ద సోమయ్య, ఎల్లయ్య, కొండయ్య, బిక్షపతి, యాక లక్ష్మి, యాదమ్మ, లచ్చమ్మ, వెంకటయ్య, కాకర్ల ప్రవీణ్, చంద్రమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి గెలుపుకై ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-నర్మెట్ట



సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ మోకు కనకా రెడ్డి నర్మెట్ట మండలంలోని హనుమంతపూర్ కన్నబోయిన గూడెం వెల్దండ అమ్మాపురం గ్రామాల్లో ఇంటి, ఇంటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నర్మెట్ట మండల పార్టీ ఇంచార్జ్ భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రజల ఆందోళనల మీద తీవ్రమైన ఆంక్షలు పెడుతున్నారు. ధర్నాచౌక్ పరిరక్షణ కోసం పెద్ద పోరాటమే చేయవల్సి వచ్చింది. రాజకీయాలలో విలువలు దిగజారుతున్నాయి. బూర్జువా పార్టీలలో ఎవరు, ఏపూట, ఏ పార్టీలో ఉంటారో తెలియదు. ప్రజలపట్ల నిబద్ధత లేదు. డబ్బు ప్రమేయం పెరిగింది. పేద ప్రజల సమస్యల పరిష్కారం పట్ల నిజాయితీ లేదు. ఉచితాల పేరుతో సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా బీజేపీ నాయకుడే కేసు వేసారు. మోడీ ప్రభుత్వం అదే వైఖరి తీసుకున్నది. స్వార్థ ప్రయోజనాలే తప్ప, రాష్ట్ర సమగ్రాభివద్ధి బూర్జువా పార్టీలకు పట్టదు. హైదరాబాద్ను చూపించి అదే అభివద్ధిగానూ, తెలంగాణా అభివద్ధిగానూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటున్నది. అవినీతికి హద్దుల్లేవు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగటం ఇందుకు ఒక మచ్చుతునుక,ప్రజాసమస్యల పరిష్కరానికి, రాష్ట్ర సమగ్రాభివద్ధి, ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక విలువలు, రాజ్యాంగం పునాదుల పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరియు కేంద్ర ప్రభుత్వంతో పోరాడటానికి శాసనసభలో కమ్యూనిస్టులు అవసరం. అందుకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకా రెడ్డి ని గెలిపించాలని కోరారు.అయా గ్రామాల పార్టీ సభ్యులు, ప్రజలు, పార్టీ శ్రేయోభిలాషిలు, సానుభూతి పరులు పాల్గొన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు కంతి ఆంజనేయులు, నర్సింహులు, కొన్నే రవీందర్, నాగరాజు, సిద్దులు, కష్ణమూర్తి, పెద్ద శ్రీనువాస్, సుంకు రాజు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ గెలుపుకు నాంది

జడ్పీటీసీ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న పలు అభివద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కు నాంది పలికిందని జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వడ్డీచర్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరీని బలపరుస్తూ వారికి సంఘీభావంగా గ్రామ వ్యాప్తంగా 100 బైకులతో గ్రామ శాఖ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారభించి వారితో పాటుగా ర్యాలీలో పాల్గొన్నారు.స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి కృష్ణ ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి , గ్రామశాఖ అధ్యక్షులు దూసరి వెంకన్న ,క్లస్టర్ ఇంచార్జ్ దూసరి సోమ నరసయ్య, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుగ్గిల శ్రీకాంత్, టిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు గండిసుకేష్, సీనియర్ నాయకులు గుగ్గిల నరసయ్య , గండి దశరథ, శ్రీను, రేగు శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు

యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి సింగాపురం ఇందిరా ఆదేశాలా మేరకు యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని మండల యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకునానరు. ముఖ్యతిదిలుగా మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ హాజరయ్యారు. అధ్యక్షులుగా బంద్రు శ్రీకాంత్. ఉపాధ్యక్షులుగా. అఖిటి అనిల్‌రెడ్డి. దమేరా నవీన్ ప్రధాన కార్యదర్శి గా. పెరబోయిన అనిల్ కుమార్. కోశాధికారి గా. గొరిగే సందీప్, కార్యదర్శిలుగా ఎర్ర శ్రీనివాస్ మాచర్ల శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీలుగా. నాగరాజు. సాయికష్ణ. చేరిపెల్లి కిష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో 27 నామినేషన్ల తిరస్కరణ

నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 27 నామినేషన్లు తిరస్కారానికి గురయ్యాయి. ఈ నెల 10వ తేదీన నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. ఈ నామినేషన్లను సోమవారం (స్క్రూటీని) పరిశీలించగా వాటిలో 27 తిరస్కరించబడ్డాయి. జరగామ నియోజకవర్గంలో 32 మంది నామినేషన్లు వేయగా వారిలో ఐదుగురి నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. 27 మంది నామినేషన్లు నిబంధన ప్రకారం సక్రమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 28 మంది నామినేషన్లు వేయగా ఐదుగురి లామినేషన్లు తిరస్కరించ బడ్డాయి. 23 మంది అర్హులైన అభ్యర్థులుగా తేల్చారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గం లో 39 నామినేషన్లు వేయగా అందులో అత్యధికంగా 17 మంది నామినేషన్లు తిరస్కారానికి గురికాగా 22 మంది అర్హులుగా అధికారుల పరిశీలనలో తేలింది.

శ్రీ సోమేశ్వర స్వామికి వెండి తొడుగు బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారికి 2,50 లక్షల విలువగల వెండిప్రాణవట్టం (తొడుగు)ను భక్తులు సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సోమవారం పాలకుర్తి కి చెందిన భక్తులు రామగిరి నాగరాజు, స్రవంతి, జనగామ జిల్లా కేంద్రానికి చెందిన పబ్బ నాగేశ్వరరావు, అన్నపూర్ణ, ముప్పారపు రాములు హైమావతి,అయిత శ్రీనివాస్, అన్నపూర్ణ దంపతులు స్వామివారికి సుమారు సమర్పించినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్త పెల్లి వెంకటయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

రెండు నామినేషన్లు తిరస్కరణ

బరిలో 17 మంది అభ్యర్థులు : ఆర్వో నర్సింహారావు

నవతెలంగాణ - మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ నియోజక వర్గానికి ఈ నెల 3వ తారీఖు నుంచి 10వ తారీఖు వరకు వివిధ పార్టీలు, స్వంతత్ర అభ్యర్థుల నుంచి 19 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్వో నర్సింహారావు తెలిపారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించిన స్క్రూట్నీ (తిరస్కరణ)లో 19 నామినేషన్లను పరిశీలించగా అందులో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఆర్వో తెలిపారు. ఇందులో నానివత్ భూపాల్ నాయక్ రెండు నామినేషన్ సెట్లు దాఖలు చేయగా ఏ. బీ ఫామ్స్ అందజేయకపోవడంతో మొదటి సెట్, సకాలంలో ఫిటవేట్ అందజేయక పోవడంతో రెండో సెట్టు కూడా తిరస్కరణకు గురైనట్లు వెల్లడించారు. అదేవిధంగా ఏ. టీ ఫామ్ ను అందజేయకపోవడంతో నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 17 మంది నామినేషన్ల అభ్యర్థులు పోటీకి అర్హులైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారి తాహసీల్దార్ సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గం పరిది లోని తొర్రూరు, దేవరుప్పుల, రాయపర్తి, పెద్ద వంగర మండలాల నుండి భారీగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నివాసంలో తన ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝూన్సీ రాజేందర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద వంగర మండలం నుండి సీనియర్ నాయకులు, వడ్డే కొత్తపల్లి గ్రామ సర్పంచ్ నెమరుగోముల ప్రవీణ్ రావు, తన అనుచరులు, దేవరుప్పుల మండలం రామ చంద్రపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ కేతువుల రేణుక - కొండయ్య, రాయపర్తి మండలనికి చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, చిలువేరు జగదీష్ ,సత్యనారాయణ , కిశోర్, పసునూరి సోమీ రెడ్డి,మహేష్ రెడ్డి,తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నల కిషన్ యాదవ్, కొనగంటి కపాకర్ రాజు, చిన్నాల అశోక్తో పాటు సుమారు 200 మంది చేరినారని ఆమె తెలిపారు.

సీపీఐ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-బయ్యారం:



సిపిఐ పార్టీ బలపరుస్తున్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మతోన్మాద బిజెపిని, అవినీతి కుటుంబ పాలన టిఆర్ఎస్ పార్టీని ఓడించాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా.. బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - చిన్నగూడూరు



డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం సోమవారం మండలంలోని పగిడిపల్లి, బాబోజీ తండాలో ఎమ్మెల్యే రెడ్యా కోడలు ధర్మసోత్ నిత్య రవిచంద్ర, జెడ్పీటీసీ శారద రవీందర్, గుడిపూడి మంజుల నవీన్ రావు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ మహిళా సంక్షేమ పథకాలు అమలు చేసింది. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ బొట్టుపెట్టి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష మంగీలాల్, వార్డు సభ్యులు సింధుజ శ్రీపాల్, హైమావతి, యూత్ మండల అధ్యక్షుడు మురళి, బీఆర్ఎస్ శ్రేణులు వెంకన్న, బాలమల్లు, మంగ్యా నాయక్, రవీందర్, యాకు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- గూడూరు



మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసి గిరిజన బిడ్డ కొట్టేం కుసుమాంజలి ప్రభుత్వ వైద్య సీటు సాధించగా అట్టి విద్యార్థినికి గూడూరులో జడ్పీపీఎస్ హైస్కూల్ లో 1998 -1999 లో పదవ తరగతికి పూర్తి చేసిన మిత్ర బృందం మరికొందరు వ్యాపారస్తులు , సర్పంచుల సహకారంతో సేకరించిన లక్ష 15 వేల రూపాయలను దీపావళి పురస్కరించుకొని ఆదివారం స్వగ్రామం మాచర్లలో విద్యార్థినికి అందజేశారు ఈ కార్యక్రమంలో బుడిగే సతీష్. డాక్టర్ నరేష్,పేరాల రాము, అబ్బూ మహేందర్ రెడ్డి,సమ్మెట స్వామి, మందుల శ్రావణ్, ముంజల పూర్ణచందర్, ,బత్తుల శ్రీనివాస్, కన్నా వెంకటేశ్వర్లు, అయినవోలు శ్రీధర్ శర్మ, పసునూరి సంపత్ పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో గ్రామాలలో పోలీసుల కావత్

నవతెలంగాణ-గూడూరు

ఎన్నికల నిమిత్తం మండల కేంద్రానికి చేరుకున్న కేంద్ర పోలీస్ బలగాలతో బోల్లేపల్లి,పొనుగోడు గ్రామాలలో గూడూరు సిఐ పనిధర్, ఎస్ఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో క వత్తు నిర్వహించారు నవంబర్ 30 నగరం ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి సమస్తత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు.

ఉచిత కరెంటు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ...!

డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ - మరిపెడ

కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి 24 గంటలు కరెంటు వద్దంటున్నారని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ ఇది అవస్థ మని నిజానికి ఉచిత కరెంటు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట, మంచ్య తండ, బోట్యా తండా, జమ్మికుంట తండా, సోమ్లతండా, వీరారం ఉమ్మడి గ్రామపంచాయతీ తండాలలో తదితర తండాలలో విస్తతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద నాగారం, కుమ్మరి కుంట్ల గ్రామాల నుండి పలువురు బి.ఆర్.ఎస్ వార్డు మెంబర్లు, కార్యకర్తలు ఎల్లంపేటకు వచ్చి రామచంద్రనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ పై ఘాటైన విమర్శలు చేశారు. పెద్దలు రామాసహాయం సురేందర్ రెడ్డి పెట్టిన బిక్షతో ఆయన ప్రజాప్రతినిధిగా అయ్యారని ప్రజలకు గుర్తు చేశారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని. త్వరలో మీ అక్రమాల చిట్టా బయటపెడతానాని ఎల్లంపేట వాసులకు మీరుధైర్యంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6 గెరంటి పథకాలను ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని చేతి గుర్తుపై ఓటు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటికోమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ ఎంపీపీ గండి



బాబు, సీనియర్ నాయకులు కొండం దశరథ, కొండం వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్ నాయక్, సోమల తండా సర్పంచ్ భూక్య కష్ణ నాయక్, ఎల్లంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం, వివిధ తండాల నాయకులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం

ఎర్రబెల్లి దయాకర్ రావు

ప్రగతి కావాలంటే, మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలి

తొర్రూరు కేసీఆర్ సభకు భారీగా తరలి రావాలి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని కొనియాడారు. రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సీఎం కేసీఆర్ అన్ని రంగాలను అభివద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రగతి కావాలంటే, మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని



ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని కనివిని ఎరగని రీతిలో అభివద్ధి చేశానని, అభివద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ కు పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఎన్నికలప్పుడే వచ్చే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



బీర్ఎస్లో చేరకలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని దామరవంచ గ్రామనికి చెందిన 17 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వీళ్ళం దర్నీ పార్టీ ముఖ్య నాయకులు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటకష్ణ రెడ్డి, నుకల సురేందర్, వైస్ ఎంపీపీ అరే వీరన్న, సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బొడా కిషన్, బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే కుమారుడు సూర్యచంద్రులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండలంలోని పెద్దతండలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైంది. తండాకు చెందిన జరుపుల మల్సూర్, కుమారుడు వెంకటి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగడంతో. పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవటంతో ప్రాణ నష్టం తప్పింది. తను నిత్యం ఏదో ఒక పని చేసుకుంటేనే జీవనం కొనసాగిస్తుంది తనకు ఉన్న పూరి గుడిసె ఇల్లు కాలిపోవడంతో అధికారులు స్పందించి బాధితునికి న్యాయం చేయాలని కోరుచున్నాడు. విషయం తెలుసుకున్న ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ ,జరుపుల మల్సూర్ కుటుంబాన్ని పరామర్శించారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాళోజీకి ఘన నివాళి

నవతెలంగాణ-నెల్లికుదురు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులోనీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు వర్ధంతి నీ ఘనంగా నిర్వహించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సకట్ల అనిల్ తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ప్రశ్నించడం, ధిక్కారానికి పర్యాయపదం కాళోజీ అని, ఆయన తన కవిత్వంలో నాటి సమాజంలో తెలంగాణ ప్రజలపై, తెలంగాణ భాషపై, తెలంగాణ సంస్కతిపై జరుగుతున్న దాడిని, ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు తెలంగాణ పట్ల చూపుతున్న వివక్షపై తన రచనలలో తీవ్రంగా ఖండించే వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్, యాకన్న, సతీష్, స్పందన, అధ్యాపకేతర బందం సైదా, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ప్రజా సమస్యల పరిష్కారానికి చదువు అనివార్యం అని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లా వెంకట్రెడ్డి అన్నారు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల



పరిషత్ ప్రాథమిక పాఠశాల లో కాళోజీ నారాయణరావు వర్ధంతి నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జ కల్లెం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాళోజి తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వని అని అన్నారు నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి,అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం ఎత్తిన మహనీయుడన్నారు. తెలంగాణ సాధన ఉద్యమ కాలంలో తెలంగాణ ప్రజలు చైతన్యవంతం కావాలంటే చదువు అనివార్యమని తెలియజేసిన మహానీయులు కాళోజి అన్నారు. అతని జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుప ుకోవడం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గౌరవం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ సత్య శంకర్, దేశ బోయిన వెంకన్న, సిద్దోజు కవిత, పనితి.జనార్ధన్, వి. శశిధర్, బలాస్టి రమేష్,భూక్య బాలాజీ, కారు పోతుల. యుగంధర్, అక్కర. రామాచారి, మహమ్మద్. ఉస్మాన్, షమీ మ్, గుగులోత్. అరుణ,ఎస్. హైమా పాల్గొన్నారు.

జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాహుల్

- **నియామకపత్రం అందజేసిన దుద్దిళ్ల**

నవతెలంగాణ-మల్హార్‌రావు

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మండల రాహుల్ ను నియమించినట్లు జిల్లా యూత్ అధ్యక్షుడు సారంగ పాని తెలిపారు. ఈ సందర్భంగా నియ మకపత్రాన్ని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోమవారం అందజేశారు. తన నియమకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య,సర్పంచ్ రాజు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు,శ్రీదర్ బాబు విజయానికి తన వంతుగా కష్టపడుతానని రాహుల్ ప్రకటించారు.





కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలి : బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ ను తరిమి కొట్టాలని, ఊరట్టం నుండి ఐలపురం గ్రామానికి 39 లక్షలతో రోడ్డు శాంక్షన్ అయిందని,సర్వాయి గ్రామంలో బ్రిడ్జ్ నిర్మాణం కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం కన్నాయిగూడెం మండలం ఐలపూరం, సర్వయి, చిట్యాల, భూ పతిపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ రైతులకు కేసీఆర్ 24గంటల కరెంట్, రైతు బంధు రైతు బీమా ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి వద్దు అంటున్నాడని, అలాంటి వారిని గ్రామాల్లోకి రాకుండా తరిమి కొటాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఐలాపురం గ్రామానికి సీసీ రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. అన్ని పనులు సాఫీగా జరగాలి అంటే కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, గ్రామాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్ట గెలుపు కోసం బీసీ కుల సంఘాల ప్రచారం

నవతెలంగాణ-మల్హార్‌రావు

మంథని బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపు కోసం బీసీ సంఘాల నాయకులు సోమవారం మండలంలోని అన్‌సాన్‌పల్లి, నాచారంలో గ్రామాల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అందుబాటులో ఉండే ఈ ప్రాంత అభివృద్ధి దాత ప్రజల ఆశాజ్యోతి బీసీ ముద్దుబిడ్డ పుట్ట మధుకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి గొప్పగా చదువుకోవాలని వేరే దేశాలకు పోయి గొప్పగా ఉండా లని పుట్ట కోరుకుంటున్నాడన్నారు.



బీసీ నాయకులు విజయ గిరి సమ్మయ్య, రాంబాబు, చల్ల కుమార్, సురేష్ గౌడ్ బాపు బ్రహ్మచారి రవి చంద్ర చారి, శ్రీను, కేశవ్, శాజుద్దీన్ పాల్గొన్నారు.

అభివృద్ధే మా గెలుపు మంత్రం : బడే నాగజ్యోతి

- **ఆరోపణలతో బీఆర్ఎస్ జైత్రయాత్రను అడ్డుకోలేరు : బడే నాగజ్యోతి**

నవతెలంగాణ-మంగపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మాకు గెలుపు మంత్రమని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నర్సింహాసాగర్, మల్లూరు, తిమ్మంపేట, బిక్షంపేట తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నర్సింహాసాగర్ వెళ్లిన నాగజ్యోతికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. ఈ మారు ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుండి తనను ప్రజలు గెలిపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు పనిగట్టుకుని బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలు తమ విజయాన్ని అడ్డుకోవని ధీమా వ్యక్తం చేశారు. రైతుబంధు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిల కంటి ముకుందాం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నర్సింహాసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికల పర్వం

గోవిందరావుపేట : గులాబీ పార్టీలో చేరికల పర్వం ప్రతిరోజు కొనసాగుతోంది. సోమవారం మండలంలోని మోట్లగూడెం టపా మంచా గ్రామాల నుండి యువకులు పెద్ద స్థాయిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపునేని సాయికుమార్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. మొట్ల గూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయ క్, మండల సమన్వాయ సమితి సభ్యుడు బుర్ర సురేం దర్‌గౌడ్, ఎంపీటీసీ



వెలిశాల స్వరూప, పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, గోవింద రావుపేట తొలి మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతి గెలుపు కోరుతూ..

మంగపేట : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోరుతూ ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు బడే నాగజ్యోతిని మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు చిట్టీమల్ల సమ్మ య్యమండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్ , కత్తిగూడెం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ గందం కిషోర్ , యూత్ నాయకులు పాల్గొన్నారు.

జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

ఏటూరునాగారం ఐటిడిఏ : బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని ఎంపీపీ అంతటి విజయ, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ వలియాబీ ఓటర్లకు అవగాహన కల్పించారు. సోమవారం మండల కేంద్రంలోని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నాగరాజు, మల్లారెడ్డి, చిన్ని, మల్లమ్మ, శేఖర్, ఖాజాపాషా, కూనూరు అశోక్, బోజారావు, చంద్రబాబు, రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే నిరుపేదలకు న్యాయం

మల్హార్‌రావు : బీఆర్ఎస్ గెలుపుతోనే పేదలకు



సంక్షేమ పథకాలంది న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదివారం మండలంలోని కొండంపేట, శాత్రజ్ పల్లి , దుబ్బపేట గ్రామాల్లో గడప గడపకు ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కార్డుకు ఇంటింటా పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, కోఆప్షన్ ఆయూబ్ ఖాన్, సర్పంచ్‌లు అడ్డురి కుమార స్వామి, అజ్మీరా ప్రమిలా రాజునాయక్, పులిగంటి మమత నర్సయ్య, నాయకులు ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

గణపురం : గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బీజేవైఎం సోషల్ మీడియా ఇన్‌చార్జి బొచ్చు రాజ్‌కుమార్ బీజేవైఎంకు రాజీనామా చేసి బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతం రెడ్డి సమక్షంలో చేరారు. కొన్ని నెలల నుంచి మండల అధ్యక్షుడు సాంబయ్య ఎంలాటి సమాచారం ఇవ్వడం లేదని, దీంతో బీజేపీ వీడు తున్నట్టు, తనతోపాటు చాలామంది పార్టీ మారినట్లు ఆయన తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మహాముత్తారం : మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధి పోచంపల్లి, రెగులగూడెం, పాత రేగులగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ మహిళ విభాగం మండల ఉపాధ్యక్షురాలు ధరావత్ వనిత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన ప్రజలకు చేసిన పాథకాల గురించి వివరించారు. పాల్తీయ లక్ష్మి ,ఇస్లావత్ పద్మ, హాట్కర్ తారాబాయి, హట్కర్ సుగుణ, లావుడియా సరోజన తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలి : శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాముత్తారం

ఇందిరమ్మ రాజ్యం రావాలని ఏఐసీసీ కార్యదర్శి, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహాముత్తారం మండలంలోని యామన్ పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు. అధికారం లోకి రాగానే వాటిని అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ చెప్పుకోవడానికి పథకాలు తదితరులు ఏమీ లేక కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తుందని అన్నారు. అనంతరం మహాముత్తారంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో యువత చేరికల జోరు

మల్హార్‌రావు : మంథని నియోజకవర్గంలో యువత కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ



చేరికల జోరు ఊపందుకొంటుంది. సోమవారం మండలంలోని గాధంపల్లి,కొయ్యూర్, తాడిచెర్ల గ్రామాలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీపాధ ట్రస్టు చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ యువ వికాసం పథకానికి ఆకర్షనీతులై యువత కాంగ్రెస్ వైపు చూస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు. యూత్ నాయకులు రాహుల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మహాదేవపూర్ : ఏఐసీసీ కార్యదర్శి,మాజీ మంత్రి వర్యులు,మేనిఫెస్టో చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో మహాదేవపూర్ టీడీపీ మండల అధ్యక్షులు వీరమల్ల రాజబాపు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే రాపల్లికోట గ్రామ బీఆరఎస్ యూత్ ప్రెసిడెంట్ బత్తిని కిష్ట





స్వామి, గడ్డం రామకష్ణ, ఓదెలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మహాముత్తారం : మాహా ముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, వజినేపల్లి గ్రామం నుండి బీఆర్ఎస్ నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం ఏఐసీసీ సెక్రెటరీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి శ్రీ దుద్దిళ్ళ శ్రీదర్ బాబు ఆహ్మానించారు.

ప్రజల గొంతుక ఎర్రజెండా.... : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రజల గొంతుక ఎర్ర జెండా.. ఈ ప్రజా గొంతుకను పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీ అని ప్రశ్నించే గొంతును అసెంబ్లీ కి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో జోన్ కన్వీనర్లు, శాఖ కార్యదర్శులు, ముఖ్యకార్య కర్తల సమావేశం వంకా రాములు అధ్యక్షత న జరిగింది. పార్టీ భద్రాచలం నియోజక వర్గ అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపునకు ప్రతి కార్యకర్త కషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పథకాల కమీషన్లు, లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అధికార బీ ఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టులు పేదలు,దళితులను విడిచి పెట్టలేదన్నారు. దళితబంధు పేరుతో లక్షల రూపాయలు దండు కున్నారని విమర్శించారు. తీసుకున్న కమీషన్లు దళిత కుటుంబాలకు చెల్లించాకే మండల్లో పర్యటన చేయాలని ఎద్దేవాచేశారు. బీసీ బందులో కమీషన్లు ఇచ్చిన వారినే బీఆర్ఎస్ నాయకులు ఎంపిక చేశారని అన్నారు. ఈ ఎంపికలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పొందేం వీరయ్యతో భద్రాచలం నియో



జక వర్గానికి ఒరిగిందేమీ లేదన్నారు.ప్రభుత్వ పథకాల చెక్కులు పంపిణీ తప్ప గ్రామాల్లో ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజెన్సీకి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఏజెన్సీ అభివృద్ధి నిధులు సైతం మైదాన ప్రాంతాలకు తరలించుకు వెళ్లారన్నారు.అప్పుడు ఎర్రజెండా ప్రజా ప్రతినిధులు ఉండటం తో పోరాడి అనిధులను వెనక్కు తెచుకున్నామని గుర్తు చేశారు. భద్రాచలం బీఆర్ఎస్ వల్ల ఏజన్సీకి ఒరిగింది ఏమిటని ప్రశ్నించారు. ఎంపీ గా ఎమ్మెల్యే పోటీ చేసి ఓడి పోయిన తెల్లం వెంకట్రావు భద్రాచలంలో విశాల వంతమైన ఆసుపత్రి భవనాలు నిర్మించి వైద్యం చేసుకుంటున్నారని అన్నారు. పేదల పక్షాన పోరాడేదే ఎర్రజెండా సైనికులు మాత్రమే అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సూ డి కష్ణా రెడ్డి మాట్లాడారు. మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను ,జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు గఫుర్ ,మండల నాయకులు కట్ల చారి,ఆదినారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు



నవతెలంగాణ-మహాదేవపూర్

సండ్రపల్లిలో ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రధాన కూడలిలో ప్రజలతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, అం దించిన వారికి తగిన నగదు బహుమతి ఇస్తామని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గుట్కా గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్, సిబ్బంది యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు వినియోగంపై కళాప్రదర్శన

నవతెలంగాణ-గోవిందరావుపేట

సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన కార్యక్రమం కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మచ్చాపూర్, చల్వాయి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి 'రాగుల శంకర్ బందం' చేత ఓటు సద్వినియోగం, పై ఆటపాటలతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, ఎండి రహీమొద్దీన్, కనకం రాజేందర్, రేలా విజయ్, అమ్మపాట తిరుపతి, రేలా కుమార్, బోడ కిషన్, రామంచ సురేష్, ఉంద్రతి భాస్కర్, గోల్కొండ నరేష్, కామెర దీపక్, మొగిలిచర్ల రాము, శోభ, శ్రీలత పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ములుగు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ అంజన్ చక్రభర్తీ

మేడారంలో వనదేవతలకు ప్రత్యేక మొక్కులు

తాడ్వాయి, రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ల సందర్శన



నవతెలంగాణ -తాడ్వాయి

ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ములుగు జిల్లా ఎన్నికల ప్రత్యేక అధికారులు(అబ్జర్వర్లు) అంజన్ చక్రభర్తీ (ఐపీఎస్), వీకే సింగ్(ఐఆర్ఎస్) అన్నారు. సోమవారం మండలంలోని మేడారం వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం తాడ్వాయి, మేడారంలోని రెడ్డిగూడెం 2 పోలింగ్ కేంద్రాలను స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, పస్రా సిఐ శంకర్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారత్ కు ఉందన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు రానున్న ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పస్రా సిఐ శంకర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, మేడారం వనదేవతల పూజారులు, ఎండోమెంట్ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అమోఘమైన అభివృద్ధిని చేసుకుందాం : సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ములుగు నియోజకవర్గంను అమోఘమైన రీతిలో అద్భుతంగా అభివద్ధి పరుచుకుందామని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మండలంలోనీ పస్ర, చల్వాయి మరియు మచ్చాపూర్ గ్రామాల్లో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ అధ్యక్షతన క్లస్టర్ ఇన్చార్జిలు జంపాల ప్రభాకర్, తేళ్ల హరిప్రసాద్, పన్నాల ఎల్లారెడ్డి, పులుగుజ్జు వెంకన్న, గ్రామ అధ్యక్షులు సోమసాని నారాయణ స్వామి, వేల్పుగొండ ప్రకాష్, బద్దం లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతక్క హాజరై మాట్లాడారు. మచ్చాపూర్ గ్రామంల భూదాన్ పట్టాల సమస్యను పరిష్కరిస్తామన్నారు. మచ్చాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చల్వాయి గ్రామంలోని వడ్డెర కుల సంఘం నాయకులతో మాట్లాడారు. కుల సంఘ భవనం నిర్మిస్తా అని, చల్వాయి గ్రామంలో భూములు కోల్పోయిన వారికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారికి నష్ట పరిహారం గాని భూములు అందజేస్తాం అన్నారు. పాతూరు గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లస్థలాలు అందిస్తామన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం కల్వకుంట్ల అవినీతికి ప్రతీక అన్నారు. ఇకనైనా మోస పూరిత వాగ్దానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంటికి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.



వాహనాల తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్పూర్ మండలంలోని రాపల్లి కోట సూరారం క్రాస్ రోడ్ వద్ద సోమవారం సాయంత్రం మహదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా మద్యం డబ్బుఅసంఘక శక్తులఅరికట్టేందుకు పోలీస్ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. ఆయన వెంట సివిల్, సీఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.



నాగపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మహాదేపూర్

మండలంలోని నాగపల్లి గ్రామంలో అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య, మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, మండల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నాయకులు అన్నారు. కాంగ్రెష్ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని వివరించారు.

భూపాలపల్లి పోలిస్‌స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలిస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సాధ్యమైనంతవరకు స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరిగేలా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలిస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి డిఎస్పీ ఏ రాములు, ఎస్సై స్వప్న కుమారిని అడిగి తెలుసుకున్నారు. పోలిస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలిస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల స మస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు న్యాయం చేసేలా కృషఇ చేయాలని సూచించారు. పోలీసు సిబ్బందికి తమ పరిధి ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గి ఉండాలని, ప్రజలతో మమేకమై, మరింత చేరువ కావాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను, శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానంను పిఎస్‌లో అమలు చేయాలని సూ చించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలక్షన్లకు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని పారదర్శకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, ఎస్ఐ స్వప్నకుమారి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ముత్యాల రాజేందర్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్, భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిని ఆదేశాల మేరకు మండలంలోని అన్సాన్‌పల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముత్యాల రాజేందర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్,మండల కోఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, కొండంపెట సర్పంచ్ అడ్డురి కుమార స్వామి, మండల ఉపాధ్యక్షులు బాపు యాదవ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

బెగుళూరు నుండి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, రైతు సమితి అధ్యక్షులు, మాజీ యూత్ అధ్యక్షులు మరియు పలువురు ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గాయ సంతోష్ , రైతు సమితి అధ్యక్షులు గట్టు స్వామి, బీఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు చిప్ప జయంత్, తోపాటు పలువురు సీనియర్ నాయకులు పార్టీలో చేరారు. బ్లాక్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు యూత్ మండల అధ్యక్షులు అశోక్ ఓబీసీ మండల అధ్యక్షులు మొండయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ మండల నాయకులు పాల్గొన్నారు

అవినీతి కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ



రాష్ట్రంలో, నియోజక వర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ ం పథకాలు, అభివృద్ధిని చూసి ఆశీర్వదించి మరోసారి బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అవినీతి కాంగ్రెస్‌ను బొందపెట్టాలని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోనగల్లు, మడతపల్లి, లింగాల, పోచంపల్లి గ్రామాలలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వ ర్యంలో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ అభ్యర్థి సత్యనారాయణరావు అధికార వ్యామోహంతో ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పేరుతో మోటార్లకు మీటర్లు పెడతామని తిరుగుతున్న బీజేపీని బొంద పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, రాష్ట్ర యూత్ నాయకులు గండ్ర అభిలాష్ రెడ్డి, జిల్లా నాయకులు చిలుకల పాణి , స్థానిక సర్పంచ్ లు గంపల సుమలత భాస్కర్, కుసుంబ రంజిత్, పొరెడ్డి రమణ రెడ్డి, దాసరి నారాయణ రెడ్డి, మామిడి చెట్టి విజయ మహేందర్, ఎంపిటిసి కేసి రెడ్డి ప్రతాప్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి
నవతెలంగాణ-తొర్రూరు

భారత కమ్యూనిస్టు పార్టీ పాలకుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం ఈనెల 16 న తొరూరులోని లయన్స్ భవనంలో ఏర్పాటు చేసినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెూమా బిక్షపతి సోమవారం తెలిపారు. సిపిఐ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిని అనుమాండ్ల యశ్విని రెడ్డికి సంపూర్ణ మద్దతును ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విజయ సారథి, జనగాం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ,భారత కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్న యశస్వినీ రెడ్డి పాల్గొంటారని, కావున అన్ని శాఖల కార్యదర్శులు, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు ,పార్టీ ముఖ్యులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు తప్పక పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పల్లా గెలుపు కోసం రాజయ్య ప్రచారం

నవతెలంగాణ - నర్మెట్ట



జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కోసం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తనకున్న అనుభవంతో ప్రజలను ఆకట్టు కుంటు న్నారు. నర్మెట్ట మండలంలోని హను మంతపూర్ గ్రామంలో ప్రచారం చేస్తూ రోడ్డు పక్కన ఉన్న హెూటల్లో పూరీలు వేస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ప్రజలతో మమేకమై, ముసలి ముతకా అమ్మ లతో, మాట్లడుతూ కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వరిని గెలిపించాలని అన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో 23 నామినేషన్లు ఖరారు

రిటర్నింగ్ అధికారి వాసం రామ్మూర్తి
నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

నియోజక వర్గ కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోని నామినేషన్ల పరిశీలన సోమవారం పూర్తయింది. 28 దాఖలైన నామినేషన్లనలో 23 ఆమోదించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వాసం రామ్మూర్తి తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ తాళ్లపల్లి వెంకటస్వామి, ఆల్ ఇం డియా ఎంపవర్ మెంట్ పార్టీ గాదె సురేష్, నవ భారత నిర్మాణ సేవా పార్టీ చదిరం శ్రీధర్, ఇండి పెండెంట్ అభ్యర్థులు వడ్లకొండ పర్శ రాములు, శాడ శ్రీనివాస్ వేసిన నామినేషన్లు తిరస్కరిం చబడ్డాయని పేర్కొన్నారు. ఉపసం హరణ కు ఈనెల 15వరకు గడువుందని అన్నారు.

ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు బక్క నాగరాజు
నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోరుతూ ఈనెల 15వ తేదీన నియోజకవర్గ కేంద్రంలోని బషారత్ గార్డెన్ లో నిర్వహించ తలపెట్టిన గొల్ల కురుమల ఆశీర్వాద సభ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి గొల్లకురుమలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బక్క నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గ గొల్ల కురుమల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా నాగరాజు హాజరై మాట్లాడారు, గొల్ల కురుమల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఆశీర్వదించడానికి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి అత్యధికంగా గొల్ల కురుమలు తరలి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఈ నియోజకవర్గ బాధ్యులు పండగ నారాయణ, వర్రె వెంకన్నయాదవ్, చిలువేరు పెంటయ్య, కత్తుల బిక్షపతి, సలేంద్ర సోమన్న శ్రీనివాస్, కత్తుల యాకయ్య, కొంగరి ఐలోని, బెల్లి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకు పోతున్న కాంగ్రెస్ అభ్యర్థి కోరం

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య సోమవారం మండలం లోని ఉమ్మడి కొత్తపేట గ్రామపంచా యతీ పరిధిలో గల సంతూలాల్ పోడ్ తండా, ఎస్సీ కాలనీ, గంధంపల్లి, కొత్తపేట, నామాల పాడు, సింగారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రచార రథంపై నుంచి ప్రసంగిస్తూ...కేవలం కేసీఆర్ కుటుంభం భోగ భాగ్యాలు అనుభవించడానికే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, నాడు సామాన్యమైన కల్వకుంట్ల కుటుంభం నేడు కల్వకోట్ల కుటుంభంగా మారిందని, కెసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై విభేదించి బయటకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్ళపై బీజేపీ పార్టీ అండదండలతోనే ఐటీ సోదాలు చేస్తున్నారని, ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్ళ పై ఐటీ సోదాలు నిర్వహించినా కనీసం పట్టుమని పది రూపాయలు కూడా దొరకలేదని, రాష్ట్రంలో ప్రతిపక్షాలపై దాడులు, ఐటీ సోదాలు, అక్రమ నిర్బంధాలతో భయభ్రాంతులకు గురిచేసినా బయపడేది లేదని, రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ నాయకురాలు బాణోత్ సుజాత, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు ముసలయ్య శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కోరం అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పండి

ప్రజల పక్షపాతి సీపీఎం అభ్యర్థి కనుక రెడ్డిని గెలిపించండి
సీపీఎం రాష్ట్ర నాయకులు ఆముదాల మల్లారెడ్డి
నవతెలంగాణ-జనగామ



బూర్జువ పార్టీలైనా బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా కార్య దర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంసిపిఎం జిల్లా కార్యాలయంలో జనగామ నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోగు కనుకరెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూర్జువ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ టిఆర్ఎస్ పాలనలో దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ఎవరు, ఏపూట, ఏ పార్టీలో ఉంటారో తెలియదు అన్నారు.ఈ పార్టీల వారికి ప్రజలపట్ల నిబద్ధత లేదు అని విమర్శించారు.డబ్బు ప్రమేయం పెరిగిందని, ప్రజా సమస్యల పట్ల నిజాయితీ కొరబడిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో భ్రమలు కల్పించి ఓట్లు కాజేయటం అలవాటుగా మారుతున్నది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నప్పటికీ, ప్రజల జీవితం మీద దీర్ఘకాలిక ప్రభావం చూపే వాగ్దానాలు నిలబెట్టుకోలేదు అని తెలిపారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, దళితులకు మూడెకరాల సాగుభూమి, ఖాళీ పోస్టుల భర్తీ, కనీస వేతనాల వంటి వాగ్దానాలు అమలు చేయలేదు అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెసులు సంక్షేమ పథకాలను ఓట్ల పథకాలుగా మార్చాయి అని విమర్శించారు. బీజేపీ సంక్షేమ పథకాలకే వ్యతిరేకం అన్నారు. ఉచితాల పేరుతో సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా బీజేపీ నాయకుడే కేసు వేసారు అని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అదే వైఖరి తీసుకున్నది అన్నారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ చర్యలు అమలు జరపాల్సిన స్కీం వర్కర్లను వదిలించుకోడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నది అని విమర్శించారు. ప్రజాసంక్షేమం విషయంలో కేరళలో సీపీఐ(ఎం) నాయకత్వంలో వామపక్ష, ప్రజాతంత్ర కూటమి ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు. స్వార్థ ప్రయోజనాలే తప్ప, రాష్ట్ర సమగ్రాభివద్ధి బూర్జువా పార్టీలకు పట్టదు అన్నారు. పట్టణీకరణ సమస్యలు, గ్రామీణాభివద్ధి సోయి లేదు, పరిశ్రమలు, వ్యవసాయం, విద్యా, వైద్యం, రవాణా తదితర సేవల సమగ్రాభివద్ధి ప్రణాళిక ఏ పార్టీకి లేదన్నారు. ప్రజాసమస్యల పరిష్కరానికి, రాష్ట్ర సమగ్రాభివద్ధి, ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక విలువలు, రాజ్యాంగం పునాదుల పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం, కేంద్ర ప్రభుత్వంతో పోరాడటానికి శాసనసభలో కమ్యూనిస్టులు అవసరం అని గుర్తు చేశారు. అందుకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకా రెడ్డి ని గెలిపించాలని కోరారు.

ఘనంగా సైదుల్ రావు వర్ధంతి

నవతెలంగాణ-బయ్యారం



సీపీఎం నాయకులు వేజెళ్ళ సైదులు రావు 21 వర్ధంతిని సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి మండల కార్యదర్శి నంబూరి మధు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ...చిన్నతనంలోనే కమ్యునిస్ట్ భావాల కు ఆకర్షితుడైన సైదుల్ రావు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల్లో తన వంతు కృషి చేశాడని తెలిపారు. మండలంలో కూలి రేట్ల పెంపుకోసం బడగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లాల వెంకన్న, జలగం పెద్ద యాకయ్య, ఎస్కే యాకూబ్, మోహన్, తిరుపతిరావు, మాడూరి వెంకన్న, నన్నే సాహెబ్ పాల్గొన్నారు.

గార్ల: నమ్ముకున్న సిద్ధాంతం కోసం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ తుదిశ్వాస వరకూ ఎర్రజెండా ను పట్టుకుని ఉద్యమాలు నిర్వహించిన వేజేళ్ల సైదులు రావు ఆశయసాధనకొరకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు వేజేళ్ల సైదులు రావు 21వ వర్ధంతి ని స్థానిక మంగపతిరావు భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబటి వీరాస్వామి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు డివిజన్‌లో సిపిఎం పార్టీ విస్తీరణకు అవిశ్రాంతంగా పోరాటాలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు శ్రీను, సర్వర్, మల్లయ్య, అశోక్, లక్ష్మణ్, వెంకటరెడ్డి, జి.వీరభద్రం, రాంబాబు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్...
నవతెలంగాణ- కేసముద్రంరూరల్



బీఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మి మోసపో వద్దని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ అన్నారు .సోమవారం మండలంలోని సబ్ స్టేషన్, దన్నసరి, ఉప్పరపల్లి, అర్పణపల్లి, కాట్రపల్లి భవాని గడ్డ తండాలో ఆరు గ్యారంటీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500,గ్యాస్ సిలిండర్ ధర 500 రూ!లకే ఇస్తామని తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా ఎకరానికి 15వేల రూపాయలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000,వరి పంటకు 500 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు,యువ వికాసం పథకం క్రింద విద్యార్థులకు 5 లక్షలు,విద్యా భరోసా చేయూత పథకం క్రింద నెలకు పింఛను 4000,పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా,గహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఈ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయ కులు ,అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వర రావు, బండారు వెంకన్న,పోలెపాక నాగరాజు, బండారు దయాకర్, నూకల వెంకటేశ్వర్లు, ముదిగిరి సాంబయ్య సురేష్, వెంకన్న,అరిగే విజేందర్, శాగంటి రాములు,ఏర్పుల వెంకన్న, తండ సంపత్ పాల్గొన్నారు.



జీపీ సిబ్బందికి బట్టల పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్ల గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్మికులకు తమ సొంత ఖర్చులతో దీపావళి పండుగ సందర్భంగా సోమవారం నూతన వస్త్రాలను జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అందజేశారు. కార్మికులు సంతోషం వ్యక్తం చేసి ఎంపీపీకి ధన్యవాదములు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధారవత తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, తండా ఇంచార్జి కొత్త జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ధరావత్ వెంకన్న, నవీన్, సం దీప్, శ్రీకాంత్, గణేష్, చిన్న, సైదులు, భుక్య బిచ్చ, కున్సోత్ యాద, శ్రీకాంత్, రమేష్, బుజ్జి, సుగుణ చరణ్, బానోతు రవి, చందర్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో దేవా నాయక్, మధుకర్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం అడ్డుకున్న ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పొనుగోడు గ్రామ సర్పంచ్ నల్ల మాస వెంకన్న దశ దినకర్మకు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ వాహనాన్ని అయోధ్య పురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అడ్డుకోగా గన్ మెన్ పట్ల సభ్యంగా ప్రవర్తించిన విధుల పట్ల ఆటంకం కలిగించడంపై గన్‌మెన్ లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రానా ప్రతాప్ తెలిపారు అయోధ్య పురం గ్రామానికి చెందిన అనంతుల సందీప్ ,వానరాశి దుర్గాప్రసాద్, అన్నపురపు పవన్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు

నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ చల్లా: మండల దళిత బంధు చైర్మన్ కోట ప్రమోద్

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత బంధు చైర్మన్ కోట ప్రమోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రైతుల ఆత్మహత్యలు,కరెంటు కష్టాలు,నీళ్ల కోసం మహిళలు బిందెలతో కొట్టుకునే పరిస్థితి ఉండేది అన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటినుండి 24 గంటల కరెంటు ఇచ్చి,ప్రజల మూడు పంటలు పండించుకునే విధంగా వసతులు కల్పించడంతో రైతుల ఆత్మహత్యలు అదుపులోకి వచ్చాయని అన్నారు,కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల అమలు కావడం అసాధ్యమని వారి యొక్క మోసపూరిత హామీలు చూసి ప్రజలు మోసపోవద్దని అన్నారు,స్కాములు,భూకబ్జాలు చేసే రేవంత్ రెడ్డి నాయకత్వం కింద పరకాలలో పోటీ చేస్తున్న రేవూరి నీకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు,టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి పార్టీలోకి చేరుతున్న భారీ వలసలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి, చల్లాపై అసత్యప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు, ఈకార్యక్రమంలో మండల యూత్ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ ఎస్ పార్టీని వీడనున్న మరో ఇద్దరు కార్పొరేటర్లు..?

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో అండర్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయ నున్నట్లు పలువురు నుండి గుసగుసలు వినవస్తున్నాయి. సొంత పార్టీలో ఎదురవుతున్న తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేక పార్టీని వీడుతున్నారని బీ ఆర్ఎస్ పార్టీ నుండి వేరే పార్టీకి చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొంతమంది కార్పొ రేటర్లు, మాజీ కార్పొ రేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడిన విషయం విధితమే. ఇదే బాటలో మరి కొంత మంది కార్పొరేటర్లు ఉన్నట్లు సమాచారం. సదరు కార్పొరేటర్‌లు పార్టీని వీడుతారా లేక అదే పార్టీలో కొనసాగుతారో వేచి చూడాల్సిందే..!

ఆర్‌వో కార్యాలయం అకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటుచేసిన వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్ షణ్ముఖ రాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనసాగుతున్న నామి నేషన్ల స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం షణ్ముఖ రాజన్ మాట్లాడుతూఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యాల యంలోఅడిషనల్ ఆర్ ఓ అనిస్ ఉర్ రషీద్, అసిస్టెంట్ ఆర్ ఓ ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

ప్రయాణించే రైలు నుండి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మట్టెవాడ

తన గమ్య స్థానానికి చేరాల్సిన వ్యక్తి ప్రయాణించే రైలు నుండి ప్రమాదవశాత్తు రైల్వే ట్రాక్ పై పడిపోవడంతో మరణించిన సంఘటన నెక్కొండ తెలుగూరు రైల్వే స్టేషన్ ల మధ్య జరిగింది. రైల్వే పోలీసులు అందించిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 10 గంటల లోపు గుర్తుతెలియని మగ వ్యక్తి వయసు దాదాపు 25-30 సంవత్సరాలు కల వ్యక్తి (చూస్తే యాచకుడిలా ఉన్న వ్యక్తి). నెక్కొండ-ఏలుగూరు రైల్వే స్టేషన్ల మధ్య గేటుపల్లి రైల్వే గేట్ సమీపాన ఏదో గుర్తుతెలియని రైలు నుండి ప్రమాదవశాత్తు జారి పడటం వలన తల పగిలి, కాళ్లు రెండు తెగి ఇతర శరీర భాగాలకు రాపిడి గాయాలై ట్రాక్ పక్కన పడి చనిపోయినాడు. మతుడు బ్లాక్ కలర్ లోయర్ ప్యాంటు, బ్లూ కలర్ షార్ట్, బ్లాక్ కలర్, పసుపు రంగు టీషర్ట్ వాటిపై యాష్ కలర్ స్వెటర్ ధరించి ఉన్నాడు. నల్లని తల వెంట్రుకలు ,గడ్డం మీసాలు కలిగి ఉన్నాడు. మతుడు 5'6" ఎత్తు, చామన ఛాయా, కోల ముఖం. మతుని గుర్తించుటకు కుడి చేతి పై పుట్టుమచ్చ కలదు. మతుని కుడి చేతికి రెండు రాగి కడియాలు, మెడలో నల్లని తాయత్తు దారం తెల్ల పూసల దండ కలదు. చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు గాని,గుర్తింపు కార్డులు లేవుని. శవాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చురీ రూమ్ లో భద్ర పరిచినట్లు పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి గుర్తింపు వివరాలు ఏమైనా తెలిసినచో ఐవో జి.నరేష్ ఐఆర్‌పి వరంగల్ గారికి తెలుపగలరు. ఫోన్ నెంబర్లు 87126158585. సంప్రదించాలని కోరారు.

కల్లెడ లో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కల్లెడ లో సోమవారం దీపావళి పండుగ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లెడ లో చౌరస్తా లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల రాజు, యూత్ నాయకులు బాల్య వెంకన్న, వార్డు మెంబర్ ఆడోండ సంపత్, మాజీ వార్డ్ నెంబర్, చినూరి యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ ముంజాల దయాకర్, చిరుత రాజేష్, పసునూరి వినీస్, దాడి రమేష్, పసుల శ్రీనివాస్, బొట్ల భాస్కర్, దాసరి రాజు, తక్కలపల్లి ఉపేందర్, నక్క శ్రీకాంత్, బాల్య కుమారస్వామి, చిరుత ఉప్పలయ్య, పేరాల వెంకన్న, చింటూ, బ్రహ్మచారి, ఏకాంబరం, వెంకన్న, రాజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు: కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు



నవతెలంగాణ-వరంగల్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సోమ వారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయం లో వరంగల్ (తూర్పు)-106 నియోజక వర్గ రిట ర్నింగ్ అధికారి, జిడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించారు. అంతకుముందు ప్రధాన కార్యాలయానికి చేరుకున్న పోలీసు పరిశీలకులకు ఆర్. ఓ .స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తూర్పు రిటర్నింగ్ అధికారి పోలింగ్ కేంద్రాల గురిం చి వివరిస్తూ వరంగల్ (తూర్పు) నియోజకవర్గం లో ఏర్పాటుచేసిన 230 పోలింగ్ కేంద్రాలలో ఎన్ని కల సంఘం ఆదేశాల మేరకు 25 శాతం పోలింగ్ కేంద్రాలు అనగా 57 సమస్యాత్మక (క్రిటికల్) పోలిం గ్ కేంద్రాలుగా ఇప్పటికే గుర్తించి ఈ నెల 30న ఎన్ని కల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నా రు.ఈ సందర్భంగా పోలీస్ పరిశీలకులు మాట్లాడు తూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గత నేర చరి త్ర,రౌడీ షీట్ ల చరిత్ర పై సమగ్ర సమాచారం సేక రించాలని, రాజకీయ పార్టీల సున్నితత్వం, గుర్తించ బడిన పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో, మిశ్రమ సంస్కృతి ఉన్న ప్రాంతాలు ఏమైనా ఉన్నాయో గుర్తించాలని, వాహనాలు సులువుగా తిరగడానికి ఉన్న మార్గాలను అన్వేషించాలని, గుడుంబా, మద్యం మత్తు పదార్థాల ప్రభావం ఆయా ప్రాంతా ల్లో ఏమేరకు ఉంటుందో అవగాహన కలిగి ఉండా లని, అదనపు బలగాల మోహరింపుపై ప్రత్యేక కార్యాచరణ (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఉండాలని, రోజువారీ కార్యకలాపాలపై లా %ఉ% ఆర్డర్ ప్రకారంగా ఎలాంటి చర్యలు చేపడుతు న్నారని, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు బోనా ల కిషన్ ను అడిగి తెలుసుకున్నా రు, ప్రస్తు తం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నిర్వహిస్తున్న ర్యాలీలు, ప్రచారం పై పోలీస్ నిఘా, ఫ్లయింగ్ స్క్వాడ్ల నిర్వహణ, వీడియో సర్వేలెన్స్ బందాల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భం గా ఏ సీ పీ మాట్లాడుతూ ఇప్పటివరకు లా,ఆర్డర్ పరిధి లో ఎం.సి.సి.ఉల్లంఘన కింద 11 కేసులు నమోదు చేయడం జరిగిందని, నిబంధనలు అతిక్రమించిన ప్రధాన పార్టీ అభ్యర్థుల మీద కుడా కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆరూరి గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ సోమవారం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామపంచాయతీ నుండి బాలాజీ నగర్ జంక్షన్ వరకు స్టాలిన్ నగర్ వాసులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మాట్లాడుతూ డివిజన్ లో జరిగిన అభివృద్ధి పనులను చూసి మరోసారి ఆరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ మహిళా అధ్యక్షురాలు నాగబోయిన మాధవి, స్టాలిన్ నగర్, ఏనుమాముల అధ్యక్షులు అక్కినపల్లి యాదగిరి, సౌరం కళ్యాణ్, నాయకులు బాబు, గంధం గోవింద్, వస్తం యాదగిరి, పత్రి రాజపోశాలు, పత్రి సుభాష్, బొమ్మగాని సుధాకర్, ఆంద్రయ్య రాజు, సునీల్, అజయ్, ఏలియా, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.



అరూరి రమేష్ కు మాదిగల సంపూర్ణ మద్దతు

పర్వతగిరి:

వర్ధన్నపేట నియోజకవర్గం బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కు పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాదిగ సంఘం కులస్తులు ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సారి జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో ఏనుగల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, మండల యూత్ ప్రెసిడెంట్ గూడ నరేందర్ వర్మ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

కాశిబుగ్గ:



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఇందిరమ్మ కాలనీ 1 (ముసలమ్మ కుంట) కు చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆడప లింగమూర్తి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈగ మల్లేశం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో ఆడప లింగమూర్తి, చౌదోజుశ్రీనివాస్, యాసరపు రాము, రామగిరి విజయ, సంధ్యారాణి, రాధిక తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,14,12వ డివిజన్ ఎన్నికల ఇన్చార్జులు ఊకంటి వనంరెడ్డి, యెలగం శ్రీనివాస్,14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, చిప్ప వెంకటేశ్వర్లు, వీరాచారి, కష్ణమూర్తి, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం

నవతెలంగాణ-పర్వతగిరి

సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలం కేంద్రంలో సోమవారం దేవిలాల్ తండాలో గడప గడపకు వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాల అమలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కేఆర్ నాగరాజు కు భారీ మెజారిటీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు మెజార్టీ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు సునీల్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సొసైటీ డైరెక్టర్ చిదురు కిష్టయ్య, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, బూత్ కన్వీనర్లు పోకల శంకర్, గుగులోతు భాస్కర్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు జూలపల్లి సురేందర్ రావు, నరసయ్య, వెంకన్న, కిషన్, జాటోతు రవీందర్, వీరన్న, సీనియర్ నాయకులు కంటెం సుధాకర్, యాకూబ్, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.





పర్వతగిరి:

వర్ధన్నపేటనియోజకవర్గ పర్వతగిరి మండలం లోని ఏనుగల్లు గ్రామంలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు సోమవారం గడప గడప వెళ్తూ గ్యారంటీ పతకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఏనుగల్ గ్రామ పార్టీ అధ్యక్షులు తొర్రి కుమారస్వామి, నియోజక వర్గం మహిళా సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ,ధోనీ సంపత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని ఆయా గ్రామాల్లో చల్లా వెంకన్న ఆధ్వర్యం లో దళితులు ప్రచారం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బొట్ల కనకరాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ:

ప్రజల ఆకా ంక్షను గౌర వించి ప్ర త్యేక తెల ంగాణ రాష్ట్రా న్ని ఇచ్చిన కాం గ్రెస్ పార్టీకి ఒక్క అవ కాశం ఇవ్వా లని కాం గ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జన్ను అరుణాకర్ కోరారు. సోమవారం గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పైడిపల్లిలో వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలంతా చేతి గుర్తుకు ఓటు వేసి నాగరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను జెసన్, హనుమకొండ ఏలియా, జన్ను విజయసాగర్, నక్క జాషువా, కదారి మోజెస్, సింగారపు అజయ్, ఇనుగాల సుధాకర్, సుదర్శన్, రాజు, విజయ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం...

నవతెలంగాణ - హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని గ్రేటర్ 31 డివిజన్లో టీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింట ప్రచారం చేశారు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్య వినయ్ భాస్కర్ సతీమణి రేవతి తో పాటు మహిళలు టిఆర్ఎస్ శ్రేణులు న్యూ శాయంపేట లోని పలు కాలనీలలో ఇంటింటా తిరుగుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్లీ టిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి దాస్యం వినయ్ భాస్కర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, డివిజన్ అధ్యక్షులు అలకుంట వెంకన్న, మాజీ డివిజన్ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి జానకి రాములు, గుండు సదానందం తదితరులు పాల్గొన్నారు.

15న విద్యుత్ వినియోగ దారుల సదస్సు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని గొర్రెకుంట సబ్ స్టేషన్ లో ఈనెల 15న విద్యుత్ వినియోగ దారుల సదస్సు నిర్వహిస్తున్నామని ఏ డీ ఈ గజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట, ఏ జే మిల్స్, స్టేషన్ రోడ్, ఫోర్ట్ రోడ్డు కు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఈనెల 15 ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి విద్యుత్ సమస్యలు తీసుకురావాలని ఒక ప్రకటనలో కోరారు.

ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా

వినియోగించుకోవాలి: డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

నవతెలంగాణ -హనుమకొండ

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనుడు పకడ్బందీగా వినియోగించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ లో డిబిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండ సరైన విధంగా ఓటు వేసి అవినీతిని అంతమొందించే దిశగా ప్రతి ఓటరు అడుగులు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రములో దళితులపై కొనసాగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితుల సమగ్ర అభివృద్ధి, రక్షణ కై హామీలు ఇవ్వాలన్నారు.దళిత బందును పది లక్షల నుండి ఇరవై లక్షలకు పెంచాలన్నారు.భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు అవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా అమలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్,కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు శ్రీనివాస్, సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకుడు లఘు చిత్రం రిలీజ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన గాజుల రామకష్ణ రూపొందించిన లఘు చిత్రాలను సోమవారం స్థానిక సర్పంచ్ కందగట్ల రవి గాజుల జీజీఎల్ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేశారు. రామకష్ణా రూపొందించిన కుంతీపుత్రుడు, రాజకీయ నాయకుడు, గంగాపురంలో త్రాగునీటి సమస్యపై రూపొందించిన లఘు చిత్రాలు సమాజంలో జరుగుతున్న సమస్యలను ప్రతిబింబించేలా ఉన్నాయని సర్పంచ్ రవి కొనియాడారు. లఘు చిత్ర దర్శకుడు గాజుల రామకష్ణను అభినందించారు. సామాజిక అంశాలపై మరెన్నో లఘు చిత్రాలు రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉప్పు నరసయ్య, ప్రభాకర్, రవీందర్, సాంబయ్య, వెంకటరమణ, స్వామి, అశోక్, రామకష్ణ, రాజు, సాదిక్, రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఎల్లబోయిన సుమన్ గతనెల 7న మరణించాడు. అతనితోపాటు 2005 - 06 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని 50 వేల నగదు జమ చేశారు. సోమవారం సుమన్ కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు సందర్శించి సుమన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుమన్ కూతురిపై చేసిన 50వేల ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను, 25 కిలోల బియ్యాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల, రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేటలో దీపావళి వేడుకలు

నవతెలంగాణ- శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో ప్రజలు ఆదివారం దీపావళి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం కేదారేశ్వర వ్రతాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారు నుంచి పెద్దల సైతం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ భాసాని సూర్యప్రకాష్ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించగా, అర్చకులు మార్తా రాజ్ కుమార్, చిందం కర్ణాకర్లు వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామ బిజెపి సీనియర్ నాయకులు తోట రాజయ్య అలాగే సర్వాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దండు సురేష్ ఆధ్వర్యంలో కౌకొండ గ్రామానికి చెందిన కాపు సంఘం వారు మాడిశెట్టి వీరయ్య, మాడిశెట్టి సురేష్, మాడిశెట్టి నాగరాజు, మాడిశెట్టి అశోక్, మాడిశెట్టి సురేష్, తిరుపతి, నాసని గోపి, బిజెపి పార్టీలో చేరగా వారిని పరకాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేసి పరకాలలో బిజెపి జెండా ఎగరవేసి విజయభేరి మోగించాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుకై

నాయకుల ప్రచారం

నవతెలంగాణ-పరకాల

సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ మండల అధ్యక్షులు కాటుకూరు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు సోమవారం పట్టణంలోని హుజురాబాద్ రోడ్డుమాదారంలో ఉన్న స్థానిక పోచమ్మ గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదల అభివృద్ధి జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజలు అవకాశం ఇస్తే

సేవకుడిగా పనిచేస్తా..



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రజలు అవకాశం ఇస్తే సేవకుడిగా పనిచేస్తానని నర్సంపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బీఎస్పీ మండల కన్వీనర్ ఒంటెరి రాములు ఆధ్వర్యంలో గొల్లపల్లి తండా, రామన్నకుంట తండా, కోరం కుంట తండా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు గుండాల మదన్ కుమార్ సమక్షంలో బీఎస్పీ లో చేరారు. వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మీ ఆశీర్వాదం, మద్దతు నా ఆరోగ్యమని అన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా

తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ -నెక్కొండ

నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ప్రజా ఆశీర్వాద సిఎం కెసిఆర్ సభకు నెక్కొండ మండలం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వాహనాల్లో సోమవారం తరలి వెళ్లారు.మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, ఎంపీపీ రమేష్ నాయక్, జెడ్పీ సరోజనాహరికేషన్, సొసైటీ చైర్మన్ మారం రాము, గ్రామాల్లోని సర్పంచులు, ఎంపిటిసిలు వాహనాల శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. ప్రజా ఆశీర్వాద సభకు నెక్కొండ నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సభకు వెళ్లినట్లు పార్టీ శ్రేణులు చెప్పారు. మండలంలోని అలంకానిపేట, తోపనపల్లి, రెడ్లవాడ, సాయిరెడ్డి పల్లె, గొట్లకొండ, పత్తిపాక, వెంకటాపురం, తోప నపల్లి, బొల్లికొండ, పెద్దకొరిపోలు, మడిపల్లి కస్నాతండా, సాయిరెడ్డిపల్లి, గుండ్రపల్లి, నెక్కొండ తండాతోపాటు ఆయా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు.

ఆశీర్వాద సభకు తరలిన

బీఆర్ఎస్ శ్రేణులు.

నవతెలంగాణ-చెన్నారావుపేట

నర్సంపేటలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు మండల పరిధిలోని పలు గ్రామాల బీఆర్ఎస్.శ్రేణులు మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.



ఆత్మహత్య చేసుకుని తల్లి కూతురు మృతి..

దర్గాలో విషాదఛాయలు..ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

నవతెలంగాణ-కాజీపేట

చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని తల్లి కూతుర్లు మరణించిన సంఘటన ఆదివారం ఉదయం కాజీపేట మండలం దర్గా కాజీపేట వెలుగు చూసింది. కాజీపేట సీఐ సార్ల రాజు తెలిపిన వివరాల మేరకు దర్గా కాజీపేట కు చెందిన కన్నెబోయిన రేణుక 36 గహిణి, కన్నెబోయిన నవ్య 14 తల్లి కూతుర్లు శనివారం రాత్రి దర్గా సమీపంలోని బంధం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది అన్నారు. మతుల భర్త, తండ్రి కన్నెబోయిన రవి ప్రసాద్ భార్య కూతుర్లు కనిపించడం లేదని శనివారం రాత్రి కాజీపేట పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, ఆదివారం ఉదయం బంధం చెరువులో ఇద్దరు మహిళల మతదేహాలు ఉన్నాయని సమాచారం రావడంతో వెంటనే అక్కడికి చేరుకొని కతదేహాలను వెలికితీంచగా దర్గాకు చెందిన తల్లి కూతుర్లు రేణుక నవ్యాలుగా గుర్తించినట్లు తెలిపారు. మతదేహాలను కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చు రెడ్డి తరలించి అనంతరం మతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది అన్నారు. మతుల తండ్రి, భర్త రవి ప్రసాద్ అమ్మ గత ఐదు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంచంలోనే ఉంటుంది. మతురాలు రేణక వాళ్ళ అత్తమ్మకు సేవ చేస్తూ ఆమె కూడా నరాల బలహీనతతో గత సంవత్సరం నుండి బాధపడుతున్నారు. అప్పటి నుండి రవి ప్రసాద్ బిడ్డ తల్లి నానమ్మలకు సేవ చేస్తూ ఉండేది, రేణక వైద్యం కొరకు ఆస్పత్రిలో చూపించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు అధికమవడంతో చనిపోవాలని నిర్ణయించుకొని ఆమె చనిపోతే కూతురు జీవితం ఆగమవుతుందని ఆలోచించి ఆమెతో పాటుగా కూతురు నవ్యాను తీసుకొని శనివారం రాత్రి బంధం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగిందన్నారు. కోడలు మనవరాలు ఆత్మహత్య చేసుకుని మరణించారు అని వార్త విన్న రవి ప్రసాద్ తల్లి ఇజ్జమ్మ గుండెపోటుతో మరణించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించడంతో దర్గా కాజీపేట ప్రాంతంలో విషాద ఛాయలనుకున్నాయి. కన్నీటి పర్యంతంగా మతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించారు.

రైలు ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ మండల పరిషత్ కార్యాలయం సమీపంలో రైలు ఢీకొని సోమవారం ఇద్దరు మతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు.నెక్కొండ మండలం గేటు పల్లి తండా చెందిన మతుడు భూక్య కిర్ సింగ్ (43) కూలి పని చేసుకు%శీ%టున్నట్లు చెప్పారు. 10 సంవత్సరాల క్రితం ఆర్మీ నందు జాబ్ చేసి తన యొక్క మానసిక స్థితి సరిగా లేక జాబు వదిలేసి భార్యా పిల్లలతో ఉండకుండా కొన్ని రోజులు అటు ఇటు తిరిగి ప్రస్తుతం నెక్కొండలోని వివిధ హొటలలో పనిచేస్తూ మూడవ లైన్ నెక్కొండ- ఏలూరు రైల్వే స్టేషన్ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలుబండి ప్రమాదవశాత్తు ఢీ కొనడం వలన తల పగిలి చనిపోయినట్లు చెప్పారు. శవ పంచనామా, శవపరీక్ష అనంతరం మతుని శవాన్ని రక్త బంధువులకు అప్పగించమన్నారు. అలాగే ఒక గుర్తు తెలియని పురుషుడు వయసు 25-30 సంవత్సరాలు గల వ్యక్తి నెక్కొండ-ఏలుగురు రైల్వే స్టేషన్ల మధ్య గేటుపల్లి రైల్వే గేట్ సమీపాన గుర్తుతెలియని రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారి పడటం వలన గాయాలై ట్రాక్ పక్కన పడి చనిపోయినట్లు గుర్తించామన్నారు. మతుడు బ్లాక్ కలర్ లోయర్ ప్యాంటు, బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ కలర్, పసుపు రంగు టీషర్ట్ వాటిపై యాష్ కలర్ స్వెటర్ ధరించి ఉన్నాడన్నారు. చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు ,గుర్తింపు కార్డులు లేవ శవాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చురీ రూమ్ లో భద్రపరచామని చనిపోయిన వ్యక్తి గుర్తింపు వివరాలు ఏమైనా తెలిసినచో -వరంగల్ రైల్వే పోలీసులకు సమాచారమందించాలన్నారు.

ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం.. రూ.25 వేల నష్టం..

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలోని పున్నం కరుణాకర్ కు చెందిన వరిగడ్డి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం... పత్తిపాక కు చెందిన కరుణాకర్ తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి పంట సాగు చేశాడు. యాసంగిలో మరో రెండు ఎకరాల వరిగడ్డిని ఎడ్ల మేత కోసం కొనుగోలు చేసి ఇంటి ఆవరణలో పేర్చాడు. ఈ క్రమంలో సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకొని కర్ణాకర్ దంపతులు వరిగడ్డి పక్కనే ఎడ్లను కట్టివేసి తన పెద్దనాన్న కుమారుడు సాంబయ్యకు ఆవులకు నీరు పెట్టాలని చెప్పి అత్తగారి ఇంటికి మాదన్నపేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వరిగడ్డికి నిప్పు అంటుకొని కాలుతుండగా గొర్ల కాపర్లు గమనించి ఇంటిపక్క వారికి సమాచారం అందించారు. ఈ విషయాన్ని అతని మేనల్లుడు దురిశెట్టి శ్రీకాంత్ తెలియజేయగా స్థానికులు చేరుకొని బావులలోని మోటార్ల పైపులతో చల్లార్చే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. దీంతో పరకాల అగ్నిమాపక కేంద్రానికి, డయల్ 100 కు సమాచారం అందించగా అగ్నిమాపక శకటంతో పాటు కానిస్టేబుల్ నాగరాజు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొని వచ్చినప్పటికీ పూర్తిగా వరిగడ్డివాము దగ్ధమైంది. విషయం తెలుసుకున్న కర్ణాకర్ ఇంటికి చేరుకున్నారు. ఈ ఘటనలో 25 వేల గడ్డి దహనమైందని, ఎడ్లకు మేత లేకుండా పోయిందని బాధిత రైతు కర్ణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించే ఆదుకోవాలని తోటి రైతులు కోరారు.

ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ ఊర రవీందర్ రావు సతీమణి ఊర నిర్మల అనారోగ్య కారణాల వల్ల హన్మకొండ హాస్పిటల్ లో జాయిన్ కావడంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి పంపాలని వైద్యులు సూచించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి యశోద హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే స్వయంగా ఆస్పత్రికి వెళ్లి నిర్మల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని డాక్టర్లను ఆరాతీసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కొక్కిరాల మురళి, ఊర శ్రీనివాసరావు, సుజిత్ రావు, పున్నం తదితరులు ఉన్నారు.

మృతిని కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-హసన్ పర్తి

మతిని కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ మతిని కుటుంబ సభ్యులకు అందేలా చూస్తామని మాజీ ఎంపీటీసీ గిన్నారపు సుగుణ అన్నారు. మండలంలోని సీతంపేటకు చెందిన ఫోటో గ్రాఫర్ బౌతు సతీష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆమె పరామర్శించి ధైర్యం చెప్పారు. హెప్సిబా మెమోరియల్ ట్రస్ట్ ద్వారా క్వింటాల్ బియ్యాన్ని తక్షణ ఆర్థిక సహాయం కింద అందజేశారు. అంతే కాకుండా బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వం కింద వచ్చే భీమా మతిని కుటుంబానికి వర్తించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.